# ప్రకటన గ్రంథము

Telugu Bible Download

www.telugubible.wordpress.com

యేసుక్రీస్తు కనికరముకొరకు కనిపెట్టుచు, దేవుని
22 ప్రేమలో నిలుచునట్లు కాచుకొని యుండుడి.। సందేహ
23 పడువారి మీద కనికరము చూపుడి.। అగ్నిలోనుండి
లాగినట్టు కొందరిని రక్షించుడి, శరీర సంబంధమైన
వారి అపవిత్ర ప్రవర్తనకు ఏ మాత్రము నొప్పు కొనక
దానిని[1] అసహ్యించుకొనుచు భయముతో కొందరిని
కరుణించుడి.

తొట్రిల్లకుండ మిమ్మును కాపాడుటకును, తన 24
మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్దో 25
షులనుగా నిలువబెట్టుటకును, శక్తిగల మన రక్షకుడైన
అద్వితీయ దేవునికి, మన ప్రభువైన యేసు క్రీస్తుద్వారా,
మహిమయు మహాత్మ్యమును ఆధిపత్యమును అధికార
మును యుగములకు పూర్వమును ఇప్పుడును సర్వ
యుగములును కలుగును గాక. ఆమేన్.

[1] మూలభాషలో—శరీరమువలన డాగుపడిన అంగీని.

# యోహాను వ్రాసిన ప్రకటన గ్రంథము

1 యేసుక్రీస్తు[1] తన దాసులకు కనుపరచుటకు దేవు
డాయనకు అనుగ్రహించిన ప్రత్యక్షత.[2] ఈ సంగతులు
త్వరలో సంభవింపనైయున్నవి; ఆయన తన దూత
ద్వారా వర్తమానము పంపి తన దాసుడైన యోహా
2 నుకు వాటిని సూచించెను.। అతడు దేవుని వాక్యమును
గూర్చియు యేసుక్రీస్తు సాక్ష్యమునుగూర్చియు తాను
3 చూచినంత మట్టుకు[3] సాక్ష్యమిచ్చెను.। సమయము
సమీపించినది గనుక ఈ ప్రవచనవాక్యములు చదువు
వాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగ
తులను గైకొనువారును ధన్యులు.
4 యోహాను ఆసియలో ఉన్న యేడు సంఘములకు
శుభమని చెప్పి వ్రాయునది. వర్తమాన భూతభవిష్య
త్కాలములలో ఉన్నవానినుండియు, ఆయన సింహా
సనము ఎదుటనున్న యేడు ఆత్మలనుండియు,।
5 నమ్మకమైన సాక్షియు, మృతులలోనుండి ఆది సంభూ
తుడుగా లేచిన వాడును, భూపతులకు అధిపతియు
నైన యేసుక్రీస్తు నుండియు, కృపాసమాధానములు
6 మీకు కలుగునుగాక.। మనలను ప్రేమించుచు తన
రక్తమువలన మన పాపములనుండి మనలను విడి
పించినవానికి[4] మహిమయు ప్రభావమును యుగ
యుగములు కలుగునుగాక, ఆమేన్. ఆయన మనలను
తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను యాజ
7 కులనుగాను జేసెను.। ఇదిగో ఆయన మేఘారూఢుడై
వచ్చుచున్నాడు; ప్రతి నేత్రము ఆయనను చూచును,
ఆయనను పొడిచినవారును చూచెదరు; భూజను
లందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు;
అవును ఆమేన్.
అల్ఫాయు ఓమెగయు నేనే[5]. వర్తమాన భూత 8
భవిష్యత్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధి
కారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు.
మీ సహోదరుడను, యేసునుబట్టి కలుగు శ్రమ 9
లోను రాజ్యములోను సహనములోను పాలివాడనునైన
యోహానను నేను దేవుని వాక్యము నిమిత్తమును
యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును పత్మాసు
ద్వీపమున పరవాసినైతిని.। ప్రభువు దినమందు ఆత్మ 10
వశుడనైయుండగా బూరధ్వనివంటి గొప్పస్వరము— 11
నీవు చూచుచున్నది పుస్తకములో వ్రాసి, ఎఫెసు,
స్ముర్న, పెర్గము, తుయతైర, సార్దీస్, ఫిలదెల్ఫియ,
లవొదికయ అను ఏడు సంఘములకు పంపుమని
చెప్పుట నావెనుక వింటిని.। ఇది వినగా నాతో మాట 12
లాడుచున్న స్వరమేమిటో అని చూడ తిరిగితిని.।
తిరుగగా ఏడు సువర్ణ దీపస్తంభములను, ఆ దీపస్తంభ 13
ములమధ్యను మనుష్యకుమారునిపోలిన యొకనిని
చూచితిని. ఆయన తన పాదములమట్టునకు దిగు
చున్న వస్త్రము ధరించుకొని రొమ్మునకు బంగారుదట్టి
కట్టుకొనియుండెను.। ఆయన తలయు తలవెండ్రు 14
కలును తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళ
ముగా ఉండెను. ఆయన నేత్రములు అగ్ని జ్వాలవలె
ఉండెను;। ఆయన పాదములు కొలిమిలో పుటము 15
వేయబడి మెరయుచున్న అపరంజితో సమానమై

[1] క్రీస్తు అను శబ్దమునకు అభిషిక్తుడని అర్థము. [2] లేక, ప్రకటన. [3] లేక, —చూచిన దంతటిని (గూర్చియు).
[4] అనేక ప్రాచీనప్రతులలో—కడిగినవానికి అని పాఠాంతరము. [5] అనగా—ఆదియు అంతము నేనే.

యుండెను; ఆయన కంఠ స్వరము విస్తార జలప్రవాహ
16 ముల ధ్వనివలె ఉండెను.। ఆయన తన కుడిచేత ఏడు
నక్షత్రములు పట్టుకొని యుండెను; ఆయన నోటినుండి
రెండంచులుగల వాడియైన ఖడ్గమొకటి బయలు
వెడలుచుండెను; ఆయన ముఖము మహా తేజస్సుతో
17 ప్రకాశించుచున్న సూర్యునివలె ఉండెను.। నేనాయ
నను చూడగానే చచ్చినవానివలె ఆయన పాదముల
యొద్ద పడితిని. ఆయన తన కుడిచేతిని నామీద ఉంచి
18 నాతో ఇట్లనెను–భయపడకుము;। నేను మొదటివాడను
కడపటివాడను జీవించువాడను; మృతుడనైతిని గాని
ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను.
మరియు మరణముయొక్కయు పాతాళలోకము
యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములోఉన్నవి.।
19 కాగా నీవు చూచినవాటిని, ఉన్నవాటిని, వీటివెంట
20 కలుగబోవువాటిని, అనగా నా కుడిచేతిలో నీవు చూచిన
యేడు నక్షత్రములను గూర్చిన మర్మమును, ఆ యేడు
సువర్ణ దీపస్తంభముల సంగతియు వ్రాయుము. ఆ
యేడు దీపస్తంభములు ఏడు సంఘములకు దూతలు.
ఆ యేడు దీపస్తంభములు ఏడు సంఘములు.

2 ఎఫెసులో ఉన్న సంఘపు దూతకు ఈలాగు
వ్రాయుము–
ఏడు నక్షత్రములు తన కుడిచేత పట్టుకొని యేడు
దీపస్తంభములమధ్య సంచరించువాడు చెప్పు సంగతు
2 లేవనగా। –నీ క్రియలను నీ కష్టమును నీ సహనమును
నేనెరుగుదును; నీవు దుష్టులను సహింపలేవనియు,
అపొస్తలులు కాకయే తాము అపొస్తలులమని
చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్ధికులని నీవు
3 కనుగొంటి వనియు,। నీవు సహనము కలిగి నా నామము
నిమిత్తము భారము భరించి అలయలేదనియు నేనె
4 రుగుదును.। అయినను మొదట నీకుండిన ప్రేమను
నీవు వదిలితివని నేను నీమీద తప్పు ఒకటి మోప
5 వలసియున్నది.। నీవు ఏ స్థితిలోనుండి పడితివో అది
జ్ఞాపకము చేసికొని మారుమనస్సుపొంది ఆ మొదటి
క్రియలను చేయుము. అట్లుచేసి నీవు మారు మనస్సు
పొందితేనే సరి; లేనియెడల నేను నీయొద్దకు వచ్చి
నీ దీపస్తంభమును దాని చోటనుండి తీసివేతును.।
6 అయితే ఈ యొకటి నీలో ఉన్నది, నీకొలాయితుల
క్రియలు నీవు ద్వేషించుచున్నావు; నేనుకూడ వీటిని
7 ద్వేషించుచున్నాను.। చెవిగలవాడు ఆత్మ సంఘము
లతో చెప్పుచున్నమాట వినునుగాక. జయించు వానికి
దేవుని పరదైసులో ఉన్న జీవవృక్షఫలములు భుజింప
నిత్తును.
8 స్ముర్నలోఉన్న సంఘపుదూతకు ఈలాగు
వ్రాయుము –
మొదటివాడును కడపటివాడునై యుండి, మృతుడై
మరల బ్రదికినవాడు చెప్పు సంగతులేవనగా। –నీ 9
శ్రమను దరిద్రతను నేనెరుగుదును, అయినను నీవు
ధనవంతుడవే; తాము యూదులమని చెప్పుకొనుచు,
యూదులు కాక సాతాను సమాజపు వారివలన నీకు
కలుగు దూషణ నేనెరుగుదును. నీవు పొందబోవు
శ్రమలకు భయపడకుము.। ఇదిగో మీరు శోధింపబడు 10
నట్లు అపవాది[1] మీలో కొందరిని చెరలో వేయింప బోవు
చున్నాడు; పది దినములు శ్రమ కలుగును; మరణము
వరకు[2] నమ్మకముగా ఉండుము. నేను నీకు జీవకిరీట
మిచ్చెదను.। సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట 11
చెవిగలవాడు వినును గాక. జయించువాడు రెండవ
మరణమువలన ఏ హానియుచెందడు.

పెర్గములోఉన్న సంఘపు దూతకు ఈలాగు 12
వ్రాయుము–వాడియైన రెండంచులుగల ఖడ్గముగల
వాడు చెప్పుసంగతులేవనగా। –సాతాను సింహాసన 13
మున్న స్థలములో నీవు కాపురమున్నావని నేనెరుగు
దును. మరియు సాతాను కాపురమున్న ఆ స్థలములో,
నాయందు విశ్వాసియైయుండి నన్నుగూర్చి సాక్షి
యైన అంతిపయనువాడు మీ మధ్యను చంపబడిన
దినములలో నీవు నా నామము గట్టిగా చేపట్టి నాయం
దలి విశ్వాసమును విసర్జింపలేదని నేనెరుగుదును.।
అయినను నేను నీమీద కొన్ని తప్పిదములు మోప 14
వలసియున్నది. అవేవనగా, విగ్రహములకు బలి
యిచ్చిన వాటిని తినునట్లును, జారత్వము చేయు
నట్లును, ఇశ్రాయేలీయులకు ఉరి యొడ్డుమని బాలా
కునకు నేర్పిన బిలాముబోధను అనుసరించువారు
నీలోఉన్నారు.। అటువలెనే నీకొలాయితుల బోధ 15
ననుసరించు వారును నీలో ఉన్నారు.। కావున మారు 16
మనస్సు పొందుము; లేనియెడల నేను నీయొద్దకు
త్వరగా వచ్చి నా నోటనుండివచ్చు ఖడ్గముచేత వీరితో
యుద్ధముచేసెదను.। సంఘములతో ఆత్మ చెప్పు 17
చున్న మాట చెవిగలవాడు వినును గాక. జయించు
వానికి మరుగైయున్న మన్నాను భుజింపనిత్తును.
మరియు అతనికి తెల్లరాతినిత్తును; ఆ రాతిమీద
చెక్కబడిన యొక క్రొత్తపేరుండును; పొందిన వానికే
గాని అది మరి యెవనికిని తెలియదు.

తుయతైరలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు 18
వ్రాయుము–
అగ్నిజ్వాలవంటి కన్నులును అపరంజినిపోలిన
పాదములునుగల దేవుని కుమారుడు చెప్పు సంగతు
లేవనగా। –నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాస 19

[1] అనగా–సాతాను. [2] లేక–ప్రాణాపాయము వచ్చినను.

మును, నీ పరిచర్యను, నీ సహనమును నేనెరుగుదును;
నీ మొదటి క్రియలకన్న నీ కడపటి క్రియలు మరి
20 యెక్కువైనవని యెరుగుదును.। అయినను నీమీద
తప్పు ఒకటి నేను మోపవలసి యున్నది; ఏమనగా,
తాను ప్రవక్త్రినని చెప్పుకొనుచున్న యెజెబెలను స్త్రీని
నీ వుండనిచ్చుచున్నావు. జారత్వము చేయుటకును,
విగ్రహములకు బలియిచ్చిన వాటిని తినుటకును అది
నా దాసులకు బోధించుచు వారిని మోసపరచు
21 చున్నది.। మారుమనస్సు పొందుటకు నేను దానికి
సమయమిచ్చితినిగాని అది తన జారత్వము
22 విడిచిపెట్టి మారుమనస్సు పొందనొల్లదు.। ఇదిగో నేను
దానిని మంచము పట్టించి దానితోకూడ వ్యభిచరించు
వారు దాని[1] క్రియలవిషయమై మారుమనస్సు
పొందితేనే గాని వారిని బహు శ్రమలపాలు చేతును,।
23 దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను. అందువలన
అంతరింద్రియములను హృదయములను పరీక్షించు
వాడను నేనే అని సంఘములన్నియు తెలిసికొనును.
మరియు మీలో ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున
24 ప్రతి ఫలము ఇచ్చెదను.। అయితే తుయతైరలో కడమ
వారైన మీతో, అనగా ఈ బోధను అంగీకరింపక
సాతానుయొక్క గూఢమైన సంగతులను[2] ఎరుగమని
చెప్పుకొనువారందరితో నేను చెప్పుచున్న దేమనగా
25 —మీమీద మరి ఏ భారమును పెట్టను.। నేను వచ్చు
వరకు మీకు కలిగియున్నదానిని గట్టిగా పట్టుకొనుడి.।
26 నేను నా తండ్రివలన అధికారము పొందినట్టు జయిం
27 చుచు, అంతమువరకు నా క్రియలు జాగ్రత్తగా చేయు
వానికి[3] జనులమీద అధికారము ఇచ్చెదను. అతడు
ఇనుపదండముతో వారిని ఏలును; వారు కుమ్మరవాని
28 పాత్రలవలె పగులగొట్టబడుదురు;। మరియు అతనికి
29 వేకువచుక్కను ఇచ్చెదను.। సంఘములతో ఆత్మ
చెప్పుచున్న మాట చెవి గలవాడు వినునుగాక.

3 సార్దీస్‌లో ఉన్న సంఘపు దూతకు ఈలాగు
వ్రాయుము—
ఏడు నక్షత్రములును దేవుని యేడాత్మలును గల
వాడుచెప్పు సంగతులేవనగా—నీ క్రియలను నేనెరు
గుదును. ఏమనగా, జీవించుచున్నావన్న పేరుమాత్ర
2 మున్నది గాని నీవు మృతుడవే! నీ క్రియలు నా దేవుని
యెదుట సంపూర్ణమైనవిగా నాకు కనబడలేదు గనుక
జాగరూకుడవై, చావనైయున్న మిగిలినవాటిని బల
3 పరచుము.[4]। నీవేలాగు ఉపదేశము పొందితివో
యేలాగు వింటివో జ్ఞాపకము చేసికొని దానిని గైకొనుచు
మారుమనస్సు పొందుము. నీవు జాగరూకుడవై
యుండనియెడల నేను దొంగవలె వచ్చెదను; ఏ గడి
యను నీ మీదికి వచ్చెదనో నీకు తెలియనే తెలియదు.।
అయితే తమ వస్త్రములను అపవిత్రపరచుకొనని 4
కొందరు సార్దీస్‌లో నీయొద్దఉన్నారు. వారు అర్హులు
గనుక తెల్లని వస్త్రములు ధరించుకొని నాతోకూడ
సంచరించెదరు.। జయించువాడు ఆలాగున తెల్లని 5
వస్త్రములు ధరించుకొనును; జీవ గ్రంథములోనుండి
అతని పేరెంతమాత్రమును తుడుపు పెట్టక, నాతండ్రి
యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు
ఒప్పుకొందును.। సంఘములతో ఆత్మ చెప్పుచున్న 6
మాట చెవిగలవాడు వినునుగాక.

ఫిలదెల్ఫియలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు 7
వ్రాయుము—
దావీదు తాళపుచెవి కలిగి, యెవడును వేయ
లేకుండ తీయువాడును, ఎవడును తీయలేకుండ
వేయువాడునైన సత్యస్వరూపియగు పరిశుద్ధుడు
చెప్పుసంగతు లేవనగా! —నీ క్రియలను నేనెరుగు 8
దును; నీకున్న శక్తి కొంచెమై యుండినను నీవు నా
వాక్యమును గైకొని నా నామము ఎరుగననలేదు. ఇదిగో
తలుపు నీయెదుట తీసియుంచి యున్నాను; దానిని
ఎవడును వేయనేరడు.। యూదులు కాకయే తాము 9
యూదులమని అబద్ధమాడు సాతాను సమాజపు వారిని
రప్పించెదను; వారు వచ్చి నీ పాదముల యెదుట
పడి నమస్కారముచేసి, ఇదిగో, నేను నిన్ను ప్రేమించి
తినని తెలిసికొనునట్లు చేసెదను.। నీవు నా ఓర్పు 10
విషయమైన వాక్యమును గైకొంటివి గనుక భూ
నివాసులను శోధించుటకు లోకమంతటిమీదికి రాబోవు
శోధన కాలములో[5] నేనును నిన్ను కాపాడెదను.। నేను 11
త్వరగా వచ్చుచున్నాను; ఎవడును నీ కిరీటము
నపహరింపకుండునట్లు నీకు కలిగినదానిని గట్టిగా
పట్టుకొనుము.। జయించు వానిని నా దేవుని ఆలయ 12
ములో ఒక స్తంభముగా చేసెదను; అందులోనుండి
వాడు ఇకమీదట ఎన్నటికిని వెలుపలికిపోడు. మరియు
నా దేవుని పేరును, పరలోకములో నా దేవుని యొద్ద
నుండి దిగి వచ్చుచున్న నూతనమైన యెరూషలేమను
నా దేవుని పట్టణపు పేరును, నా క్రొత్త పేరును వాని
మీద వ్రాసెదను.। సంఘములతో ఆత్మ చెప్పుచున్న 13
మాట చెవి గలవాడు వినునుగాక.

లవొదికయలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు 14
వ్రాయుము—
ఆమేన్ అనువాడును నమ్మకమైన సత్యసాక్షియు
దేవుని సృష్టికి ఆదియునైనవాడు చెప్పు సంగతు
లేవనగా! —నీ క్రియలను నేనెరుగుదును, నీవు చల్ల 15
గానైనను వెచ్చగానైనను లేవు; నీవు చల్లగానైనను

[1] అనేక ప్రాచీన ప్రతులలో—తమ అని పాఠాంతరము. [2] మూలభాషలో—సాతానుయొక్క లోతైన వాటిని. [3] లేక, గైకొను వానికి.
[4] లేక, స్థిరపరచుము. [5] మూలభాషలో—శోధనగడియలో.

16 వెచ్చగానైనను ఉండిన మేలు.। నీవు వెచ్చగానైనను
చల్లగానైనను ఉండక, నులివెచ్చనగా ఉన్నావు గనుక
నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించు
17 చున్నాను.। నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలిన
వాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడ
వునై యున్నావని యెరుగక–నేను ధనవంతుడను,
ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని
18 చెప్పుకొనుచున్నావు.। నీవు ధనవృద్ధి చేసికొనునట్లు
అగ్నిలో పుటమువేయబడిన బంగారమును, నీ దిస
మొల సిగ్గు కనబడకుండునట్లు ధరించుకొనుటకు
తెల్లని వస్త్రములను, నీకు దృష్టికలుగునట్లు నీ కన్ను
లకు కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పు
19 చున్నాను.। నేను ప్రేమించువారినందరిని గద్దించి
శిక్షించుచున్నాను గనుక నీవు ఆసక్తి కలిగి మారు
20 మనస్సు పొందుము.। ఇదిగో నేను తలుపునొద్ద
నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము
విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి
అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము
21 చేయుదుము.। నేను జయించి నా తండ్రితోకూడ
ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకా
రము జయించువానిని నాతోకూడ నా సింహాసనము
22 నందు కూర్చుండనిచ్చెదను.। సంఘములతో ఆత్మ
చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక.

4 ఈ సంగతులు జరిగిన తరువాత నేను చూడగా,
అదిగో పరలోకమందు ఒక తలుపు తెరువబడి
యుండెను. మరియు నేను మొదట వినిన స్వరము
బూరధ్వనివలె నాతో మాటలాడగా వింటిని. ఆ మాట
లాడినవాడు–ఇక్కడికి ఎక్కి రమ్ము; ఇకమీదట జరుగ
2 వలసినవాటిని నీకు కనుపరచెదననెను। వెంటనే నేను
ఆత్మవశుడనైతిని. అదిగో పరలోకమందు ఒక సింహా
సనము వేయబడియుండెను. సింహాసనమునందు
3 ఒకడు ఆసీనుడైయుండెను,। ఆసీనుడైనవాడు, దృష్టికి
సూర్యకాంత పద్మరాగములను పోలినవాడు; మరకత
మువలె ప్రకాశించు ఇంద్రధనుస్సు సింహాసనమును
4 ఆవరించియుండెను.। సింహాసనముచుట్టు ఇరువది
నాలుగు సింహాసనములుండెను, ఈ సింహాసనము
లందు ఇరువదినలుగురు పెద్దలు తెల్లని వస్త్రములు
ధరించుకొని, తమ తలలమీద సువర్ణ కిరీటములు
5 పెట్టుకొన్నవారై కూర్చుండిరి.। ఆ సింహాసనములో
నుండి మెరుపులును ధ్వనులును ఉరుములును
బయలు దేరుచున్నవి. మరియు ఆ సింహాసనము
ఎదుట ఏడు దీపములు ప్రజ్వలించుచున్నవి; అవి
6 దేవుని యేడు ఆత్మలు.। మరియు ఆ సింహాసనము
ఎదుట స్ఫటికమును పోలిన గాజువంటి సముద్ర
మున్నట్టుండెను. ఆ సింహాసనమునకు మధ్యను సింహా
సనము చుట్టును, ముందు వెనుక కన్నులతోనిండిన
నాలుగు జీవులుండెను.। మొదటిజీవి సింహాము 7
వంటిది; రెండవ జీవి దూడవంటిది; మూడవ జీవి
మనుష్యుని ముఖమువంటి ముఖముగలది; నాలు
గవ జీవి యెగురుచున్న పక్షిరాజువంటిది.। ఈ నాలుగు 8
జీవులలో ప్రతి జీవికి ఆరేసి రెక్కలుండెను, అవి
చుట్టును రెక్కల లోపటను కన్నులతో నిండియున్నవి.
అవి–భూతవర్తమాన భవిష్యత్కాలములలో ఉండు
సర్వాధికారియు దేవుడునగు ప్రభువు పరిశుద్ధుడు,
పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, అని మానక రాత్రింబగళ్లు
చెప్పుచుండును.। ఆ సింహాసనమునందు ఆసీనుడై 9
యుండి యుగయుగములు జీవించుచున్న వానికి
మహిమయు ఘనతయు కృతజ్ఞతాస్తుతులును కలు
గునుగాకని ఆ జీవులు కీర్తించుచుండగా। ఆ యిరువది 10
నలుగురు పెద్దలు సింహాసనమునందు ఆసీనుడై 11
యుండువాని యెదుట సాగిలపడి, యుగయుగములు
జీవించుచున్న వానికి నమస్కారము చేయుచు–
ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి;
నీ చిత్తమునుబట్టి అవి యుండెను; దానిని బట్టియే
సృష్టింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావ
ములు పొంద నర్హుడవని చెప్పుచు, తమ కిరీటము
లను ఆ సింహాసనము ఎదుట వేసిరి.

మరియు లోపటను వెలుపటను వ్రాతకలిగి, యేడు 5
ముద్రలు గట్టిగా వేసియున్న యొక గ్రంథము సింహా
సనమునందు ఆసీనుడైయుండువాని కుడిచేత చూచి
తిని.। మరియు దాని ముద్రలు తీసి ఆ గ్రంథము 2
విప్పుటకు యోగ్యుడైనవాడెవడని బలిష్ఠుడైన యొక
దేవదూత బిగ్గరగా ప్రచురింపగా చూచితిని.। అయితే 3
పరలోకమందు గాని భూమిమీదగాని భూమిక్రిందగాని
ఆ గ్రంథము విప్పుటకైనను చూచుటకైనను ఎవనికిని
శక్తి లేకపోయెను.। ఆ గ్రంథము విప్పుటకైనను చూచు 4
టకైనను యోగ్యుడెవడును కనబడనందున నేను
బహుగా ఏడ్చుచుండగా। ఆ పెద్దలలో ఒకడు– 5
ఏడువకుము; ఇదిగో దావీదుకు చిగురైన[1] యూదా
గోత్రపు సింహాము ఏడు ముద్రలను తీసి ఆ గ్రంథ
మును విప్పుటకై జయముపొందెనని నాతో చెప్పెను.।
మరియు సింహాసనమునకును ఆ నాలుగు జీవుల 6
కును పెద్దలకును మధ్యను, వధింపబడినట్లుండిన
గొఱ్ఱెపిల్ల నిలిచియుండుట చూచితిని. ఆ గొఱ్ఱెపిల్లకు
ఏడు కొమ్ములును ఏడు కన్నులు నుండెను. ఆ కన్నులు
భూమియందంతటికి పంపబడిన దేవుని యేడు

[1] లేక, వేరైన.

7 ఆత్మలు.। ఆయన వచ్చి సింహాసనమునందు ఆసీ
నుడైయుండువాని కుడిచేతిలోనుండి ఆ గ్రంథమును
8 తీసికొనెను.। ఆయన దానిని తీసికొనినప్పుడు ఆ
నాలుగుజీవులును, వీణెలను, ధూప ద్రవ్యములతో
నిండిన సువర్ణపాత్రలను పట్టుకొనియున్న ఆ యిరు
వదినలుగురు పెద్దలును, ఆ గొఱ్ఱెపిల్ల యెదుట సాగిల
9 పడిరి. ఈ పాత్రలు పరిశుద్ధుల ప్రార్థనలు.। ఆ పెద్దలు–
10 నీవు ఆ గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పు
టకు యోగ్యుడవు, నీవు వధింపబడినవాడవై నీ
రక్తమిచ్చి,[1] ప్రతి వంశములోను, ఆయా భాషలు మాట
లాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను,
దేవునికొరకు మనుష్యులను కొని, మా దేవునికి వారిని
ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి; గనుక
వారు భూలోకమందు ఏలుదురని క్రొత్తపాట పాడు
11 దురు.। మరియు నేను చూడగా సింహాసనమును జీవు
లను, పెద్దలను ఆవరించియున్న అనేక దూతల
స్వరము వినబడెను, వారి లెక్కకోట్లకొలదిగా ఉండెను.।
12 వారు–వధింపబడిన గొఱ్ఱెపిల్ల, శక్తియు ఐశ్వర్యమును
జ్ఞానమును బలమును ఘనతయు మహిమయు
స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పు
13 చుండిరి.। అంతట పరలోకమందును భూలోకమం
దును భూమి క్రిందను సముద్రములోనున్న ప్రతి
సృష్టము, అనగా వాటిలోనున్న సర్వమును–సింహా
సనాసీనుడై యున్నవానికిని గొఱ్ఱెపిల్లకును స్తోత్ర
మును ఘనతయు మహిమయు ప్రభావమును యుగ
14 యుగములు కలుగునుగాకని చెప్పుట వింటిని.। ఆ
నాలుగు జీవులు–ఆమేన్ అని చెప్పగా ఆ పెద్దలు
సాగిలపడి నమస్కారముచేసిరి.

6 ఆ గొఱ్ఱెపిల్ల ఆ యేడు ముద్రలలో మొదటిదానిని
విప్పినప్పుడు నేను చూడగా ఆ నాలుగు జీవులలో
ఒకటి–రమ్ము అని[2] ఉరుమువంటి స్వరముతో చెప్పుట
2 వింటిని.। మరియు నేను చూడగా, ఇదిగో ఒక తెల్లని
గుఱ్ఱము కనబడెను; దానిమీద ఒకడు విల్లుపట్టు
కొని కూర్చుండి యుండెను. అతనికి ఒక కిరీట మియ్య
బడెను; అతడు జయించుచు, జయించుటకు బయలు
వెళ్లెను.[3]

3 ఆయన రెండవ ముద్రను విప్పినప్పుడు–రమ్ము
4 అని రెండవ జీవి చెప్పుట వింటిని। అప్పుడు ఎఱ్ఱని
దైన వేరొక గుఱ్ఱము బయలువెళ్లెను; మనుష్యులు
ఒకని ఒకడు చంపుకొనునట్లు భూలోకములో సమాధా
నము లేకుండ చేయుటకు ఈ గుఱ్ఱముమీద కూర్చున్న
వానికి అధికార మియ్యబడెను; మరియు అతనికి ఒక
పెద్ద ఖడ్గమియ్యబడెను.

ఆయన మూడవ ముద్రను విప్పినప్పుడు–రమ్ము 5
అని[4] మూడవ జీవి చెప్పుట వింటిని. నేను చూడగా,
ఇదిగో ఒక నల్లని గుఱ్ఱము కనబడెను; దానిమీద ఒకడు
త్రాసుచేత పట్టుకొని కూర్చుండి యుండెను.।
మరియు–దేనారమునకు[5] ఒక సేరు గోధుమల 6
నియు, దేనారమునకు మూడు సేర్ల యవలనియు,
నూనెను ద్రాక్షారసమును పాడుచేయ వద్దనియు, ఆ
నాలుగు జీవులమధ్య ఒక స్వరము పలికినట్టు నాకు
వినబడెను.

ఆయన నాలుగవ ముద్రను విప్పినప్పుడు–రమ్ము 7
అని[4] నాలుగవ జీవి చెప్పుట వింటిని.। అప్పుడు నేను 8
చూడగా, ఇదిగో పాండుర వర్ణముగల ఒక గుఱ్ఱము
కనబడెను; దానిమీద కూర్చున్నవాని పేరు మృత్యువు.
పాతాళ లోకము వానిని వెంబడించెను. ఖడ్గము
వలనను కరవువలనను మరణమువలనను[6] భూమిలో
నుండు క్రూరమృగములవలనను భూనివాసులను
చంపుటకు భూమియొక్క నాలుగవ భాగముపైన అధి
కారము వారికియ్యబడెను.

ఆయన అయిదవ ముద్రను విప్పినప్పుడు, దేవుని 9
వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము
నిమిత్తమును వధింపబడినవారి ఆత్మలను బలిపీఠము
క్రింద చూచితిని.। వారు–నాథా, సత్యస్వరూపీ, పరి 10
శుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము
నిమిత్తము భూనివాసులకు ప్రతిదండన చేయకయు
ఉందువని బిగ్గరగా కేకలువేసిరి.। తెల్లని వస్త్రము 11
వారిలో ప్రతివాని కియ్యబడెను; మరియు–వారివలెనే
చంపబడబోవువారి సహదాసులయొక్కయు సహో
దరులయొక్కయు లెక్క పూర్తియగువరకు ఇంక
కొంచెము కాలము విశ్రమింపవలెనని వారితో చెప్ప
బడెను.

ఆయన ఆరవ ముద్రను విప్పినప్పుడు నేను 12
చూడగాపెద్ద భూకంపము కలిగెను. సూర్యుడు
కంబళివలె నలుపాయెను, చంద్రబింబమంతయు
రక్తవర్ణమాయెను,। పెద్దగాలిచేత ఊగులాడు అంజూ 13
రపు చెట్టునుండి అకాలపు కాయలు రాలినట్టు ఆకాశ
నక్షత్రములు భూమిమీదరాలెను.। మరియు ఆకాశ 14
మండలము చుట్టబడిన గ్రంథమువలెనై తొలగి
పోయెను. ప్రతికొండయు ప్రతిద్వీపమును వాటివాటి
స్థానములు తప్పెను.। భూరాజులును, ఘనులును, 15
సహస్రాధిపతులును, ధనికులును, బలిష్ఠులును, ప్రతి 17
దాసుడును, ప్రతి స్వతంత్రుడును కొండ గుహలలోను
బండల సందులలోను దాగుకొని–సింహాసనాసీనుడై
యున్న వానియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు ఉగ్రత

[1] లేక, రక్తములో. [2] కొన్ని ప్రాచీన ప్రతులలో–వచ్చిచూడుము అని పాఠాంతరము. [3] లేక, జయశాలిగా. [4] కొన్ని ప్రాచీన ప్రతులలో–వచ్చిచూడుము అని పాఠాంతరము. [5] ఇది ఇంచుమించు అర్ధరూపాయి కావచ్చు. [6] లేక, తెగులువలనను.

మహాదినము వచ్చెను; దానికి తాళజాలినవాడెవడు?
మీరు మామీద పడి ఆయన సన్నిధికిని గొఱ్ఱెపిల్ల ఉగ్ర
తకును మమ్మును మరుగు చేయుడి అని పర్వతముల
తోను బండలతోను చెప్పుచున్నారు.

**7** అటుతరువాత భూమియొక్క నాలుగు దిక్కులలో
నలుగురు దేవదూతలు నిలిచియుండి, భూమిమీద
నైనను సముద్రముమీదనైనను ఏ చెట్టుమీదనైనను
గాలి వీచ కుండునట్లు భూమియొక్క నాలుగు దిక్కుల
వాయువులను పట్టుకొనియుండగా చూచితిని.।
2 మరియు సజీవుడగు దేవుని ముద్రగల వేరొక దూత
సూర్యోదయ దిశనుండి పైకి వచ్చుట చూచితిని.
భూమికిని సముద్రమునకును హాని కలుగజేయుటకై
3 అధికారముపొందిన ఆ నలుగురు దూతలతో। ఈ
దూత–మేము మా దేవుని దాసులను వారి నొసళ్ల
యందు ముద్రించువరకు భూమికైనను సముద్రమున
కైనను చెట్లకైనను హాని చేయవద్దని బిగ్గరగా చెప్పెను.।
4 మరియు ముద్రింపబడినవారి లెక్క చెప్పగావింటిని.
ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో ముద్రింప
5 బడినవారు లక్ష నలువది నాలుగు వేలమంది.। యూదా
గోత్రములో ముద్రింపబడినవారు పండ్రెండువేల
మంది. రూబేను గోత్రములో పండ్రెండు వేలమంది,
6 గాదు గోత్రములో పండ్రెండు వేలమంది,। ఆషేరు
గోత్రములో పండ్రెండు వేలమంది, నఫ్తాలి గోత్రములో
పండ్రెండు వేలమంది, మనష్షే గోత్రములో పండ్రెండు
7 వేలమంది,। షిమ్యోను గోత్రములో పండ్రెండు వేల
మంది, లేవి గోత్రములో పండ్రెండు వేలమంది, ఇశ్శా
8 ఖారు గోత్రములో పండ్రెండు వేలమంది,। జెబూ
లూను గోత్రములో పండ్రెండు వేలమంది, యోసేపు
గోత్రములో పండ్రెండు వేలమంది, బెన్యామీను గోత్ర
9 ములో పండ్రెండు వేలమంది ముద్రింపబడిరి.। అటు
తరువాత నేను చూడగా, ఇదిగో, ప్రతి జనములో
నుండియు ప్రతి వంశములోనుండియు ప్రజలలో
నుండియు, ఆయా భాషలు మాటలాడువారిలో
నుండియు వచ్చి, యెవడును లెక్కింపజాలని యొక
గొప్ప సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్ర
ములు ధరించు కొన్నవారై, ఖర్జూరపుమట్టలు చేత
పట్టుకొని సింహాసనము ఎదుటను గొఱ్ఱెపిల్లయెదుటను
10 నిలువబడి। –సింహాసనాసీనుడైన మా దేవునికిని
గొఱ్ఱెపిల్లకును మా రక్షణకై స్తోత్రమని మహాశబ్దముతో
11 ఎలుగెత్తి చెప్పిరి.। దేవదూతలందరును సింహాసనము
12 చుట్టును పెద్దలచుట్టును ఆ నాలుగు జీవులచుట్టును
నిలువబడియుండిరి. వారు సింహాసనము ఎదుట
సాష్టాంగపడి–ఆమేన్; యుగయుగములవరకు మా
దేవునికి స్తోత్రమును మహిమయు జ్ఞానమును కృత
జ్ఞతాస్తుతియు ఘనతయు శక్తియు బలమును కలు
గును గాకని చెప్పుచు దేవునికి నమస్కారము చేసిరి;
ఆమేన్.। పెద్దలలో ఒకడు–తెల్లని వస్త్రములు ధరించు 13
కొనియున్న వీరెవరు? ఎక్కడనుండి వచ్చిరని నన్ను
అడిగెను.। అందుకు నేను–అయ్యా, నీకే తెలియు 14
ననగా అతడు ఈలాగు నాతో చెప్పెను–వీరు మహా
శ్రమలనుండి వచ్చిన వారు; గొఱ్ఱెపిల్ల రక్తములో తమ
వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపుచేసికొనిరి.।
అందువలన వారు దేవుని సింహాసనము ఎదుట ఉండి 15
రాత్రింబగళ్లు ఆయన ఆలయములో ఆయనను
సేవించుచున్నారు. సింహాసనాసీనుడైన వాడు తానే
తన గుడారము వారిమీద కప్పును;। వారికి ఇకమీదట 16
ఆకలియైనను దాహమైనను ఉండదు, సూర్యుని
యెండయైనను ఏ వడగాలియైనను వారికి తగులదు,।
ఏలయనగా సింహాసన మధ్యమందుండు గొఱ్ఱెపిల్ల 17
వారికి కాపరియై, జీవజలముల బుగ్గలయొద్దకు వారిని
నడిపించును, దేవుడే వారి కన్నులనుండి ప్రతి బాష్ప
బిందువును తుడిచి వేయును.

ఆయన యేడవ ముద్రను విప్పినప్పుడు పరలోక **8**
మందు ఇంచుమించు అరగంటసేపు నిశ్శబ్దముగా
ఉండెను.। అంతట నేను దేవునియెదుట నిలుచు 2
ఏడుగురు దూతలను చూచితిని; వారికి ఏడు బూర
లియ్యబడెను.

మరియు సువర్ణధూపార్తి చేత పట్టుకొనియున్న 3
వేరొక దూతవచ్చి బలిపీఠము ఎదుట నిలువగా సింహా
సనము ఎదుటఉన్న సువర్ణబలిపీఠముపైన పరిశుద్ధు
లందరి ప్రార్థనలతో కలుపుటకై[1] అతనికి బహు ధూప
ద్రవ్యములు ఇయ్యబడెను.। అప్పుడా ధూపద్రవ్య 4
ముల పొగ పరిశుద్ధుల ప్రార్థనలతో కలిసి దూత
చేతిలోనుండి పైకి లేచి దేవుని సన్నిధిని చేరెను.। ఆ 5
దూత ధూపార్తిని తీసికొని, బలిపీఠముపైనున్న
నిప్పులతో దానిని నింపి, భూమిమీద పడవేయగా
ఉరుములు ధ్వనులు మెరుపులు భూకంపమును
కలిగెను.

అంతట ఏడు బూరలు పట్టుకొనియున్న ఆ యేడు 6
గురు దూతలు ఊదుటకు సిద్ధపడిరి.

మొదటి దూత బూర ఊదినప్పుడు రక్తముతో 7
మిళితమైన వడగండ్లును అగ్నియు పుట్టి భూమిపైన
పడవేయబడెను; అందువలన భూమిలో మూడవ
భాగము కాలి పోయెను, చెట్లలో మూడవ భాగమును
కాలిపోయెను, పచ్చగడ్డియంతయు కాలిపోయెను.

రెండవ దూత బూర ఊదినప్పుడు అగ్నిచేత 8

[1] మూలభాషలో–ఇచ్చుటకై.

మండుచున్న పెద్ద కొండవంటిది ఒకటి సముద్రములో
పడ వేయబడెను. అందువలన సముద్రములో మూడవ
9 భాగము రక్తమాయెను.। సముద్రములోని ప్రాణముగల
జంతువులలో మూడవ భాగము చచ్చెను, ఓడలలో
మూడవ భాగము నాశనమాయెను.
10 మూడవ దూత బూర ఊదినప్పుడు దివిటీవలె
మండుచున్న యొక పెద్ద నక్షత్రము ఆకాశమునుండి
రాలి నదుల మూడవ భాగముమీదను నీటిబుగ్గల
11 మీదను పడెను.। ఆ నక్షత్రమునకు మాచిపత్రియని
పేరు. అందువలన నీళ్లలో మూడవభాగము మాచిపత్రి
యాయెను; నీళ్లు చేదై పోయినందున వాటివలన
మనుష్యులలో అనేకులు చచ్చిరి.
12 నాలుగవ దూత బూర ఊదినప్పుడు సూర్య చంద్ర
నక్షత్రములలో మూడవ భాగము చీకటి కమ్మునట్లును,
పగటిలో మూడవ భాగమున సూర్యుడు ప్రకాశింప
కుండునట్లును, రాత్రిలో మూడవ భాగమున చంద్ర
నక్షత్రములు ప్రకాశింపకుండునట్లును వాటిలో మూడవ
భాగము కొట్టబడెను.
13 మరియు నేను చూడగా ఆకాశమధ్యమున ఒక
పక్షి రాజు ఎగురుచు–బూరలు ఊదబోవుచున్న
ముగ్గురు దూతల బూరల శబ్దములనుబట్టి భూనివాసు
లకు అయ్యో, అయ్యో, అయ్యో, అని గొప్ప
స్వరముతో చెప్పుట వింటిని.
9 అయిదవ దూత బూర ఊదినప్పుడు ఆకాశము
నుండి భూమిమీద రాలిన యొక నక్షత్రమును చూచి
తిని. అగాధముయొక్క తాళపుచెవి అతనికి ఇయ్య
2 బడెను.। అతడు అగాధము తెరవగా పెద్ద కొలిమి
లోనుండి లేచు పొగవంటి పొగ ఆ అగాధములోనుండి
లేచెను; ఆ అగాధములోని పొగచేత సూర్యునిని
3 వాయుమండలమున చీకటి కమ్మెను.। ఆ పొగలోనుండి
మిడతలు భూమి మీదికి వచ్చెను, భూమిలో ఉండు
తేళ్లకు బలమున్నట్టు వాటికి బలము ఇయ్యబడెను.।
4 మరియు నొసళ్లయందు దేవుని ముద్రలేని మనుష్యు
లకే తప్ప భూమిపైనున్న గడ్డికైనను ఏ మొక్కలకైనను
మరి ఏ వృక్షమునకైనను హాని కలుగజేయకూడదని
5 వాటికి ఆజ్ఞ ఇయ్యబడెను.। మరియు వారిని చంపుటకు
అధికారము ఇయ్యబడలేదు గాని అయిదు నెలల
వరకు బాధించుటకు వాటికి అధికారము ఇయ్యబడెను.
వాటివలన కలుగు బాధ, తేలు మనుష్యుని కుట్టి
6 నప్పుడుండు బాధవలె ఉండును.। ఆ దినములలో
మనుష్యులు మరణమును వెదకుదురు గాని అది
వారికి దొరకనే దొరకదు; చావవలెనని ఆశపడుదురు
7 గాని మరణము వారియొద్దనుండి పారిపోవును.। ఆ
మిడతల రూపములు యుద్ధమునకు సిద్ధపరచబడిన
గుఱ్ఱములను పోలి యున్నవి. బంగారమువలె మెరయు
కిరీటములవంటివి వాటి తలలమీద ఉండెను; వాటి
ముఖములు మనుష్యముఖములవంటివి.। స్త్రీల 8
తలవెండ్రుకలవంటి వెండ్రుకలు వాటికుండెను. వాటి
పండ్లు సింహపు కోరలవలె ఉండెను.। ఇనుప మైమ 9
రువులవంటి మైమరువులు వాటికుండెను. వాటి రెక్కల
ధ్వని యుద్ధమునకు పరుగెత్తునట్టి విస్తారమైన గుఱ్ఱపు
రథముల ధ్వనివలె ఉండెను.। తేళ్లతోకలవంటి తోక 10
లును కొండ్లును వాటికుండెను. అయిదు నెలలవరకు
వాటి తోకలచేత మనుష్యులకు హానిచేయుటకు వాటికి
అధికారముండెను.। పాతాళపు దూత వాటిపైన రాజుగా 11
ఉన్నాడు; హెబ్రీభాషలో వానికి అబద్దోనని పేరు,
గ్రీసుదేశపు భాషలో వానిపేరు అపొల్లుయోను.[1]
మొదటి శ్రమ గతించెను; ఇదిగో మరి రెండు 12
శ్రమలు ఇటుతరువాత వచ్చును.
ఆరవ దూత బూర ఊదినప్పుడు దేవునియెదుట 13
ఉన్న సువర్ణ బలిపీఠముయొక్క కొమ్ములనుండి యొక 14
స్వరము–యూఫ్రటీసు అను మహానదియొద్ద బంధిం
పబడియున్న నలుగురు దూతలను వదిలిపెట్టుమని
బూర పట్టుకొని యున్న ఆ యారవ దూతతో చెప్పుట
వింటిని.। మనుష్యులలో మూడవ భాగమును సంహ 15
రింపవలెనని అదే సంవత్సరమున అదే నెలలో అదే
దినమున, అదే గంటకు సిద్ధపరచబడియుండిన ఆ
నలుగురు దూతలు వదిలిపెట్టబడిరి.। గుఱ్ఱపురౌతుల 16
సైన్యముల లెక్క యిరువదికోట్లు; వారి లెక్కయింత
అని నేను వింటిని.। మరియు నాకు కలిగిన దర్శన 17
మందు ఈలాగు చూచితిని. ఆ గుఱ్ఱములకును వాటి
మీద కూర్చుండియున్నవారికిని, నిప్పువలె ఎరుపు
వర్ణము, నీలవర్ణము, గంధకవర్ణముల మైమరువు
లుండెను. ఆ గుఱ్ఱముల తలలు సింహపు తలలవంటివి,
వాటి నోళ్లలోనుండి అగ్ని ధూమగంధకములు బయలు
వెడలుచుండెను.। ఈ మూడు దెబ్బలచేత, అనగా వీటి 18
నోళ్లలోనుండి బయలువెడలుచున్న అగ్ని ధూమగంధక
ములచేత, మనుష్యులలో మూడవ భాగము చంప
బడెను.। ఆ గుఱ్ఱముల బలము వాటి నోళ్లయందును 19
వాటి తోకలయందును ఉన్నది, ఎందుకనగా వాటి
తోకలు పాములవలె ఉండి తలలు కలిగినవైనందున
వాటిచేత అవి హానిచేయును.। ఈ దెబ్బలచేత చావక 20
మిగిలిన జనులు, దయ్యములను, చూడను వినను
నడువను శక్తిలేనివై, బంగారు వెండి కంచు రాయి కఱ్ఱ
లతో చేయబడిన తమ హస్తకృతములైన విగ్రహము
లను పూజింపకుండ విడిచిపెట్టునట్లు మారుమనస్సు

[1] అనగా–నాశనము చేయువాడు.

21 పొందలేదు.। మరియు తాము చేయుచున్న నరహత్య
లును మాయమంత్రములును జారచోరత్వములును
చేయకుండునట్లు వారు మారుమనస్సు పొందిన వారు
కారు.

10 బలిష్ఠుడైన వేరొక దూత పరలోకమునుండి దిగి
వచ్చుట చూచితిని. ఆయన మేఘము ధరించుకొని
యుండెను, ఆయన శిరస్సుమీద ఇంద్రధనుస్సుండెను;
ఆయన ముఖము సూర్యబింబమువలెను ఆయన
2 పాదములు అగ్నిస్తంభములవలెను ఉండెను.। ఆయన
చేతిలో విప్పబడియున్న యొక చిన్న పుస్తకముండెను.
ఆయన తన కుడిపాదము సముద్రముమీదను ఎడమ
3 పాదము భూమి మీదను మోపి,। సింహము గర్జించు
నట్లు గొప్ప శబ్దముతో ఆర్భటించెను. ఆయన ఆర్భ
టించినప్పుడు ఏడు ఉరుములు వాటివాటి శబ్దములు
4 పలికెను.। ఆ యేడు ఉరుములు పలికినప్పుడు నేను
వ్రాయబోవుచుండగా–ఏడు ఉరుములు పలికిన సంగ
తులకు ముద్రవేయుము, వాటిని వ్రాయవద్దని పరలోక
5 మునుండి యొక స్వరము పలుకుట వింటిని.। మరియు
సముద్రముమీదను భూమిమీదను నిలిచియుండగా
నేను చూచిన ఆ దూత తన కుడిచెయ్యి ఆకాశముతట్టు
6 ఎత్తి।–పరలోకమును అందులో ఉన్న వాటిని, భూమిని
అందులో ఉన్నవాటిని, సముద్రమును అందులో ఉన్న
వాటిని సృష్టించి, యుగయుగములు జీవించుచున్న
వానితోడు ఒట్టుపెట్టుకొని–ఇక ఆలస్యముండదు గాని।
7 యేడవ దూత పలుకు దినములలో అతడు బూర
ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు
తెలిపిన సువార్తప్రకారము దేవుని మర్మము సమాప్త
8 మగునని చెప్పెను.। అంతట పరలోకమునుండి నేను
వినిన స్వరము మరల నాతో మాటలాడుచు–నీవు వెళ్లి
సముద్రముమీదను భూమిమీదను నిలిచియున్న ఆ
దూత చేతిలో విప్పబడియున్న ఆ చిన్న పుస్తకము
9 తీసికొనుమని చెప్పుట వింటిని.। నేను ఆ దూత యొద్దకు
వెళ్లి– ఈ చిన్న పుస్తకము నాకిమ్మని అడుగగా ఆయన
–దాని తీసికొని తినివేయుము, అది నీ కడుపుకు చేద
గును గాని నీ నోటికి తేనెవలె మధురముగా ఉండునని
10 నాతోచెప్పెను.। అంతట నేను ఆ చిన్న పుస్తకమును
దూత చేతిలోనుండి తీసికొని దానిని తినివేసితిని; అది
నా నోటికి తేనెవలె మధురముగా ఉండెనుగాని నేను
దానిని తిని వేసిన తరువాత నా కడుపుకు చేదాయెను.।
11 అప్పుడు వారు–నీవు ప్రజలనుగూర్చియు, జనము
లనుగూర్చియు, ఆ యా భాషలు మాటలాడువారిని
గూర్చియు, అనేకమంది రాజులనుగూర్చియు మరల
ప్రవచింప నగత్యమని నాతో చెప్పిరి.

11 మరియు ఒకడు చేతికఱ్ఱవంటి కొలకఱ్ఱ నాకిచ్చి–
నీవు లేచి దేవుని ఆలయమును బలిపీఠమును కొలత
వేసి, ఆలయములో పూజించువారిని లెక్క పెట్టుము.[1]।
ఆలయమునకు వెలుపటి ఆవరణమును కొలత 2
వేయక విడిచి పెట్టుము; అది అన్యులకియ్యబడెను,
వారు నలువది రెండు నెలలు పరిశుద్ధపట్టణమును
కాలితో త్రొక్కుదురు.। నేను నా యిద్దరు సాక్షులకు 3
అధికారము ఇచ్చెదను; వారు గోనెపట్ట ధరించుకొని
వెయ్యిన్ని రెండువందల అరువది దినములు ప్రవ
చింతురు.। వీరు భూలోకమునకు ప్రభువైన వాని 4
యెదుట నిలుచుచున్న రెండు ఒలీవచెట్లును దీపస్తంభ
ములునై యున్నారు.। ఎవడైనను వారికి హాని చేయ 5
నుద్దేశించినయెడల వారి నోటనుండి అగ్ని బయలు
వెడలి వారి శత్రువులను దహించివేయును గనుక
ఎవడైనను వారికి హానిచేయనుద్దేశించినయెడల ఆలా
గున వాడు చంపబడవలెను.। తాము ప్రవచింపు దిన 6
ములు వర్షము కురువకుండ ఆకాశమును మూయు
టకు వారికి అధికారము కలదు. మరియు వారికిష్టమై
నప్పుడెల్ల నీళ్లు రక్తముగా చేయుటకును, నానావిధ
ములైన తెగుళ్లతో భూమిని బాధించుటకును వారికి
అధికారము కలదు.। వారు సాక్ష్యము చెప్పుట 7
ముగింపగానే అగాధములోనుండి వచ్చు క్రూర
మృగము వారితో యుద్ధముచేసి జయించి వారిని
చంపును.। వారి శవములు ఆ మహాపట్టణపు సంత 8
వీధిలో పడియుండును; వానికి ఉపమానరూపముగా[2]
సొదొమ అనియు ఐగుప్తు అనియు పేరు; అచ్చట
వారి ప్రభువుకూడ సిలువవేయబడెను.। మరియు 9
ప్రజలకును, వంశములకును, ఆ యా భాషలు మాట
లాడువారికిని, జనములకును సంబంధించినవారు
మూడు దినములన్నర వారి శవములను చూచుచు
వారి శవములను సమాధిలో పెట్టనియ్యరు.। ఈ 10
యిద్దరు ప్రవక్తలు భూనివాసులను బాధించినందున
భూనివాసులు వారి గతి చూచి సంతోషించుచు, ఉత్స
హించుచు, ఒకనికొకడు కట్నములు పంపుకొందురు.।
అయితే ఆ మూడుదినములన్నరయైన పిమ్మట దేవుని 11
యొద్దనుండి జీవాత్మ వచ్చి వారిలో ప్రవేశించెను
గనుక వారు పాదములు ఊని నిలిచిరి; వారిని చూచిన
వారికి మిగుల భయము కలిగెను.। అప్పుడు–ఇక్కడికి 12
ఎక్కిరండని పరలోకమునుండి గొప్ప స్వరము తమతో
చెప్పుట వారు విని, మేఘారూఢులై పరలోకమునకు
ఆరోహణమైరి; వారు పోవుచుండగా వారి శత్రువులు
వారిని చూచిరి.। ఆ గడియలోనే గొప్ప భూకంపము 13
కలిగినందున ఆ పట్టణములో పదియవ భాగము కూలి

[1] మూలభాషలో–దేవుని ఆలయమును బలిపీఠమును అందులో పూజించు వారిని కొలత వేయుము. [2] లేక–ఆత్మరూపకముగా.

పోయెను. ఆ భూకంపమువలన ఏడువేలమంది చచ్చిరి.
మిగిలినవారు భయాక్రాంతులై పరలోకపు దేవుని
మహిమపరచిరి.
14 రెండవ శ్రమ గతించెను; ఇదిగో మూడవ శ్రమ
త్వరగా వచ్చుచున్నది.
15 ఏడవ దూత బూర ఊదినప్పుడు పరలోకములో
గొప్ప శబ్దములు పుట్టెను. ఆ శబ్దములు–ఈ లోక
రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు
రాజ్యము నాయెను; ఆయన యుగయుగముల వరకు
16 ఏలుననెను.। అంతట దేవునియెదుట సింహాసనాసీ
నులగు ఆ యిరువది నలుగురు పెద్దలు సాష్టాంగపడి
17 దేవునికి నమస్కారముచేసి। –వర్తమానభూతకాల
ములలో ఉండు దేవుడవైన ప్రభువా, సర్వాధికారీ,
నీవు నీ మహాబలమును స్వీకరించి యేలుచున్నావు
గనుక మేము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించు
18 చున్నాము.। జనములు కోపగించినందున నీకు కోపము
వచ్చెను. మృతులు తీర్పుపొందుటకును, నీ దాసులగు
ప్రవక్తలకును పరిశుద్ధులకును, నీ నామమునకు
భయపడు వారికిని తగిన ఫలమునిచ్చుటకును, గొప్ప
వారేమి కొద్దివారేమి భూమిని నశింపజేయు వారిని
నశింపజేయుటకును సమయము వచ్చియున్నదని
చెప్పిరి.
19 మరియు పరలోకమందు దేవుని ఆలయము తెరవ
బడగా దేవుని నిబంధనమందసము ఆయన ఆలయ
ములో కనబడెను. అప్పుడు మెరుపులును ధ్వనులును
ఉరుములును భూకంపమును గొప్ప వడగండ్లును
పుట్టెను.

**12** అప్పుడు పరలోకమందు ఒక గొప్ప సూచన
కనబడెను. అదేదనగా సూర్యుని ధరించుకొనిన యొక
స్త్రీ; ఆమె పాదములక్రింద చంద్రుడును శిరస్సుమీద
2 పండ్రెండు నక్షత్రముల కిరీటమును ఉండెను.। ఆమె
గర్భిణియై ప్రసవవేదనపడుచు ఆ నొప్పులకు కేకలు
3 వేయుచుండెను.। అంతట పరలోకమందు ఇంకొక
సూచన కనబడెను. ఇదిగో యెఱ్ఱని మహాఘటసర్పము;
దానికి ఏడు తలలును పది కొమ్ములును ఉండెను;
4 దాని తలలమీద ఏడు కిరీటము లుండెను.। దాని తోక
ఆకాశ నక్షత్రములలో మూడవ భాగము నీడ్చి వాటిని
భూమిమీద పడవేసెను. కననైయున్న ఆ స్త్రీ కనగానే,
ఆమె శిశువును మ్రింగివేయవలెనని ఆ ఘటసర్పము
5 స్త్రీ యెదుట నిలుచుండెను.। సమస్త జనములను
ఇనుపదండముతో ఏలనైయున్న యొక మగశిశువును
ఆమె కనగా, ఆమె శిశువు దేవునియొద్దకును ఆయన
6 సింహాసనమునొద్దకును కొనిపోబడెను.। ఆ స్త్రీ అరణ్య
మునకు పారిపోయెను; అచ్చట వారు వెయ్యిన్ని రెండు
వందల అరువది దినములు ఆమెను పోషింపవలెనని
దేవుడామెకు ఒక స్థలము సిద్ధపరచియుంచెను.
అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. 7
మిఖాయేలును అతని దూతలును ఆ ఘటసర్ప
ముతో యుద్ధము చేయవలెనని యుండగా। ఆ 8
ఘటసర్పమును దాని దూతలును యుద్ధము చేసిరి
గాని గెలువ లేకపోయిరి గనుక పరలోకమందు వారి
కిక స్థలము లేకపోయెను.। కాగా సర్వలోకమును 9
మోస పుచ్చుచు, అపవాదియనియు సాతాననియు
పేరుగల ఆదిసర్పమైన ఆ మహాఘటసర్పము
పడద్రోయబడెను. అది భూమిమీద పడద్రోయబడెను;
దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి.।
మరియు ఒక గొప్ప స్వరము పరలోక మందు ఈలాగు 10
చెప్పుట వింటిని–రాత్రింబగళ్లు మన దేవునియెదుట
మన సహోదరులమీద నేరము మోపువాడైన అపవాది[1]
పడద్రోయబడి యున్నాడు గనుక ఇప్పుడు రక్షణయు
శక్తియు రాజ్యమును మన దేవుని వాయెను; ఇప్పుడు
అధికారము ఆయన క్రీస్తుదాయెను.। వారు గొఱ్ఱెపిల్ల 11
రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమునుబట్టియు
వానిని జయించియున్నారు గాని, మరణము వరకు
తమ ప్రాణములను ప్రేమించిన వారు కారు.। అందు 12
చేత పరలోకమా, పరలోకనివాసులారా, ఉత్సహిం
చుడి; భూమీ, సముద్రమా, మీకు శ్రమ; అపవాది[1]
తనకు సమయము కొంచెమే అని తెలిసికొని బహు
క్రోధము గలవాడై మీయొద్దకు దిగివచ్చియున్నాడని
చెప్పెను.
ఆ ఘటసర్పము తాను భూమిమీద పడద్రోయబడి 13
యుండుట చూచి, ఆ మగశిశువును కనిన స్త్రీని
హింసించెను;। అందువలన ఆమె అరణ్యములో ఉన్న 14
తన చోటికి ఎగురునట్లు గొప్ప పక్షిరాజు రెక్కలు రెండు
ఆమెకు ఇయ్యబడెను. అచ్చట ఆ సర్పముఖమును
చూడకుండ ఆమె ఒకకాలము కాలములు అర్ధకాలము
పోషింప బడును.। కావున ఆ స్త్రీ, ప్రవాహమునకు 15
కొట్టుకొని పోవలెనని ఆ సర్పము తన నోటినుండి నీళ్లు
నదీప్రవాహముగా ఆమె వెనుక వెళ్లగ్రక్కెనుగాని।
భూమి ఆ స్త్రీకి సహకారియై తన నోరు తెరచి ఆ 16
ఘటసర్పము, తన నోటనుండి గ్రక్కిన ప్రవాహమును
మ్రింగివేసెను.। అందుచేత ఆ ఘటసర్పము ఆగ్ర 17
హము తెచ్చుకొని, దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసును
గూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్న వారైన ఆమె సంతాన
ములో శేషించిన వారితో యుద్ధము చేయుటకై
బయలువెడలి సముద్రతీరమున నిలిచెను.

1 అనగా, సాతాను.

13 మరియు పది కొమ్ములును ఏడు తలలును
గల యొక క్రూరమృగము సముద్రములోనుండి పైకి
వచ్చుట చూచితిని. దాని కొమ్ములమీద పది కిరీటము
లును దాని తలలమీద దేవదూషణకరమైన పేళ్లును
2 ఉండెను.। నేను చూచిన ఆ మృగము చిరుతపులిని
పోలియుండెను. దాని పాదములు ఎలుగుబంటి
పాదములవంటివి, దాని నోరు సింహపునోరువంటిది,
దానికి ఆ ఘటసర్పము తన బలమును తన సింహాసన
3 మును గొప్ప అధికారమును ఇచ్చెను.। దాని తలలలో
ఒకదానికి చావుదెబ్బ తగిలినట్టుండెను; అయితే ఆ
చావుదెబ్బ మానిపోయెను గనుక భూజనులందరు
4 మృగము వెంట వెళ్ళుచు ఆశ్చర్య పడుచుండిరి.। ఆ
మృగమునకు అధికారమిచ్చినందున వారు ఘటసర్ప
మునకు నమస్కారముచేసిరి. మరియు వారు–ఈ
మృగముతో సాటి యెవడు? దానితో యుద్ధము
చేయగల వాడెవడు? అని చెప్పుకొనుచు ఆ మృగ
5 మునకు నమస్కారముచేసిరి.। డంబపు మాటలను
దేవదూషణలను పలుకు ఒక నోరు దానికి ఇయ్యా
బడెను. మరియు నలువదిరెండు నెలలు తన కార్యము
6 జరుప నధికారము దానికి ఏర్పాటాయెను[1]। గనుక
దేవుని దూషించుటకును, ఆయన నామమును, ఆయన
గుడారమును, పరలోకనివాసులను దూషించుటకును
7 అది తన నోరు తెరచెను.। మరియు పరిశుద్ధులతో
యుద్ధముచేయను వారిని జయింపను దానికి అధి
కారమియ్యబడెను. ప్రతి వంశముమీదను ప్రతి
ప్రజమీదను ఆ యా భాషలు మాటలాడువారిమీదను
ప్రతి జనముమీదను అధికారము దానికియ్యబడెను.।
8 భూనివాసులందరును, అనగా జగదుత్పత్తి మొదలు
కొని వధింప బడియున్న గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథ
మందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగ
9 మునకు నమస్కారము చేయుదురు.। ఎవడైనను
10 చెవిగలవాడైతే వినును గాక;। ఎవడైనను చెరపట్టవ
లెనని యున్నయెడల వాడు చెరలోనికి పోవును,
ఎవడైనను ఖడ్గముచేత చంపినయెడల వాడు ఖడ్గము
చేత చంపబడవలెను; ఈ విషయములో పరిశుద్ధుల
ఓర్పును విశ్వాసమును కనబడును.
11 మరియు భూమిలోనుండి మరియొక క్రూర
మృగము పైకివచ్చుట చూచితిని. గొఱ్ఱెపిల్ల కొమ్ము
వంటి రెండు కొమ్ములు దానికుండెను; అది ఘట
12 సర్పమువలె మాటలాడుచుండెను;। అది ఆ మొదటి
క్రూరమృగమునకున్న అధికారపు చేష్టలన్నియు దాని
యెదుట చేయుచున్నది; మరియు చావుదెబ్బతగిలి
బాగుపడియున్న ఆ మొదటి మృగమునకు భూమియు
దానిలో నివసించువారును నమస్కారము చేయునట్లు
అది బలవంతము చేయుచున్నది.। అది ఆకాశము 13
నుండి భూమికి మనుష్యులయెదుట అగ్ని దిగివచ్చు
నట్టుగా గొప్ప సూచనలు చేయుచున్నది.। కత్తి దెబ్బ 14
తినియు బ్రదికిన యీ క్రూరమృగమునకు ప్రతిమను
చేయవలెనని అది భూనివాసులతో చెప్పుచు, ఆ
మృగము ఎదుట చేయుటకు తనకియ్యబడిన సూచనల
వలన భూనివాసులను మోసపుచ్చుచున్నది.।
మరియు ఆ మృగముయొక్క ప్రతిమ మాటలాడు 15
నట్లును, ఆ మృగముయొక్క ప్రతిమకు నమస్కారము
చేయని వారిని హతము చేయునట్లును, ఆ మృగము
యొక్క ప్రతిమకు ప్రాణమిచ్చుటకై దానికి అధికారము
ఇయ్యబడెను.। కాగా కొద్దివారుగాని గొప్పవారుగాని, 16
ధనికులుగాని దరిద్రులుగాని, స్వతంత్రులుగాని దాసు 17
లుగాని, అందరును తమ కుడిచేతిమీదనైనను తమ
నొసటియందైనను ముద్ర వేయించుకొనునట్లును, ఆ
ముద్ర, అనగా ఆ మృగము పేరైనను దాని పేరిటి
సంఖ్యయైనను గలవాడు తప్ప, క్రయ విక్రయములు
చేయుటకు మరి యెవనికిని అధికారము లేకుండు
నట్లును అది వారిని బలవంతము చేయుచున్నది.।
బుద్ధిగలవాడు మృగముయొక్క సంఖ్యను లెక్కింప 18
నిమ్ము; అది యొక మనుష్యుని సంఖ్యయే; ఆ సంఖ్య
ఆరువందల అరువది యారు[2]; ఇందులో జ్ఞానము
కలదు.

మరియు నేను చూడగా, ఇదిగో, ఆ గొఱ్ఱెపిల్ల 14
సీయోను పర్వతముమీద నిలువబడియుండెను.
ఆయన నామమును ఆయన తండ్రి నామమును
నొసళ్లయందు లిఖింపబడియున్న నూట నలువది
నాలుగు వేలమంది ఆయనతో కూడ ఉండిరి.। మరియు 2
విస్తారమైన జలముల ధ్వనితోను గొప్ప ఉరుము
ధ్వనితోను సమానమైన యొక శబ్దము పరలోక
ములోనుండి రాగా వింటిని. నేను వినిన ఆ శబ్దము
వీణెలు వాయించుచున్న వైణికుల నాదమును పోలి
నది.। వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు 3
జీవుల యెదుటను, పెద్దలయెదుటను ఒక క్రొత్త కీర్తన
పాడుచున్నారు; భూలోకములోనుండి కొనబడిన ఆ
నూట నలువది నాలుగువేలమంది తప్ప మరి ఎవ
రును ఆ కీర్తన నేర్చుకొనజాలరు.। వీరు స్త్రీ సాంగత్య 4
మున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము
ఎరుగని వారునైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికి
పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు; వీరు
దేవుని కొరకును గొఱ్ఱెపిల్లకొరకును ప్రథమఫలముగా
ఉండుటకై మనుష్యులలోనుండి కొనబడినవారు.।

[1] లేక, నలువదిరెండు నెలలు ఉండుటకు దాని కధికార మియ్యబడెను.

[2] కొన్ని ప్రాచీన ప్రతులలో–ఆర్వూట పదునారు. అని పాఠాంతరము.

5 వీరినోట ఏ అబద్ధమును కనబడలేదు; వీరు అనిం
ద్యులు.
6 అప్పుడు మరియొక దూతను చూచితిని. అతడు
భూనివాసులకు, అనగా ప్రతి జనమునకును ప్రతి వంశ
మునకును ఆ యా భాషలు మాటలాడువారికిని ప్రతి
ప్రజకును ప్రకటించునట్లు నిత్యసువార్త తీసికొని ఆకాశ
7 మధ్యమున ఎగురుచుండెను.। అతడు – మీరు దేవునికి
భయపడి ఆయనను మహిమపరచుడి; ఆయన
తీర్పుతీర్చు గడియ వచ్చెను గనుక ఆకాశమును
భూమిని సముద్రమును జలధారలను కలుగజేసిన
వానికే నమస్కారము చేయుడి అని గొప్ప స్వరముతో
చెప్పెను.
8 వేరొక దూత, అనగా రెండవ దూత అతని వెంబడి
వచ్చి – మోహోద్రేకముతో కూడిన తన వ్యభిచార
మద్యమును సమస్త జనములకు త్రాగించిన యీ
మహాబబులోను కూలిపోయెను కూలిపోయెను అని
చెప్పెను.
9 మరియు వేరొక దూత, అనగా మూడవ దూత
వీరి వెంబడి వచ్చి గొప్ప స్వరముతో ఈలాగు
చెప్పెను – ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు
గాని యెవడైనను నమస్కారముచేసి, తన నొసటి
యందేమి చేతి మీదనేమి ఆ ముద్ర వేయించుకొనిన
10 యెడల। ఏమియు కలపబడకుండ దేవుని ఉగ్రతపాత్రలో
పోయబడిన దేవుని కోపమను మద్యమును వాడు
త్రాగును. పరిశుద్ధ దూతల యెదుటను గొఱ్ఱెపిల్ల
యెదుటను అగ్నిగంధకములచేత వాడు బాధింప
11 బడును.। వారి బాధసంబంధమైన పొగ యుగయుగ
ములు లేచును; ఆ క్రూరమృగమునకు గాని దాని
ప్రతిమకు గాని నమస్కారముచేయువారును, దాని
పేరుగల ముద్ర ఎవడైనను వేయించుకొనినయెడల
వాడును రాత్రింబగళ్లు నెమ్మదిలేనివారై యుందురు.।
12 దేవుని ఆజ్ఞలను యేసునుగూర్చిన విశ్వాసమును
గైకొనుచున్న పరిశుద్ధుల ఓర్పు ఇందులో కనబడును.
13 అంతట – ఇప్పటినుండి ప్రభువునందు మృతి
నొందు మృతులు ధన్యులని వ్రాయుమని పరలోక
మునుండి యొక స్వరము చెప్పగా వింటిని. నిజమే;
వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందు
దురు; వారి క్రియలు వారి వెంట పోవునని ఆత్మ
చెప్పుచున్నాడు.
14 మరియు నేను చూడగా, ఇదిగో తెల్లని మేఘము
కనపడెను. మనుష్యకుమారుని పోలిన యొకడు ఆ
మేఘముమీద ఆసీనుడైయుండెను ఆయన శిరస్సు
మీద సువర్ణకిరీటమును, చేతిలో వాడిగల కొడవలియు
ఉండెను.। అప్పుడు మరియొక దూత దేవాలయము 15
లోనుండి వెడలివచ్చి – భూమి పైరుపండి యున్నది,[1]
కోతకాలము వచ్చినది, నీ కొడవలిపెట్టి కోయుమని
గొప్ప స్వరముతో ఆ మేఘముమీద ఆసీనుడైయున్న
వానితో చెప్పెను.। మేఘముమీద ఆసీనుడైయున్న 16
వాడు తన కొడవలి భూమిమీద వేయగా భూమి పైరు
కోయబడెను.
ఇంకొక దూత పరలోకమునందున్న ఆలయము 17
లోనుండి వెడలివచ్చెను; ఇతని యొద్దను వాడిగల
కొడవలి యుండెను.। మరియొకదూత బలిపీఠము 18
నుండి వెడలి వచ్చెను. ఇతడు అగ్నిమీద అధికారము
నొందినవాడు; ఇతడు వాడియైన కొడవలిగలవానిని
గొప్ప స్వరముతో పిలిచి – భూమిమీద ఉన్న ద్రాక్ష
పండ్లు పరిపక్వమైనవి; వాడియైన నీ కొడవలిపెట్టి
దాని గెలలు కోయుమని చెప్పెను.। కాగా ఆ దూత 19
తన కొడవలి భూమిమీద వేసి భూమిమీదనున్న ద్రాక్ష
పండ్లను కోసి, దేవుని కోపమను ద్రాక్షల పెద్ద తొట్టిలో
వేసెను। ఆ ద్రాక్షలతొట్టి పట్టణమునకు వెలుపట 20
త్రొక్కబడెను; నూరు కోసుల దూరము గుఱ్ఱముల
కళ్ళెములమట్టుకు ద్రాక్షల తొట్టిలోనుండి రక్తము ప్రవ
హించెను.
మరియు ఆశ్చర్యమైన మరియొక గొప్ప సూచన 15
పరలోకమందు చూచితిని. అదేమనగా, ఏడు తెగుళ్లు
చేత పట్టుకొనియున్న యేడుగురు దూతలు. ఇవే కడ
వరి తెగుళ్లు; వీటితో దేవుని కోపము సమాప్తమాయెను.
మరియు అగ్నితో కలిసియున్న స్ఫటికపు సము 2
ద్రము వంటిది ఒకటి నేను చూచితిని. ఆ క్రూరమృగ
మునకును దాని ప్రతిమకును దాని పేరుగల సంఖ్య
కును లోబడక వాటిని జయించినవారు దేవుని
వీణెలుగల వారై,[2] ఆ స్ఫటికపు సముద్రమునొద్ద
నిలిచియుండుట చూచితిని.। వారు – ప్రభువా, దేవా, 3
సర్వాధికారీ, నీ క్రియలు ఘనమైనవి, ఆశ్చర్యమైనవి; 4
యుగములకు[3] రాజా, నీ మార్గములు న్యాయములును
సత్యములునైయున్నవి; ప్రభువా, నీవు మాత్రము
పవిత్రుడవు, నీకు భయపడని వాడెవడు? నీ నామ
మును మహిమపరచనివాడెవడు? నీ న్యాయవిధులు
ప్రత్యక్షపరచబడినవి గనుక జనములందరు వచ్చి నీ
సన్నిధిని నమస్కారముచేసెదరని చెప్పుచు, దేవుని
దాసుడగు మోషే కీర్తనయు గొఱ్ఱెపిల్ల కీర్తనయు
పాడుచున్నారు.
అటుతరువాత నేను చూడగా, సాక్ష్యపు గుడార 5
సంబంధమైన ఆలయము పరలోకమందు తెరవ
బడెను.। ఏడు తెగుళ్లు చేత పట్టుకొనియున్న ఆ యేడు 6

[1] మూలభాషలో – ఎండిపోయియున్నది. [2] మూలభాషలో – దేవుని సేవార్థమైన వీణెలుగలవారై. [3] అనేక ప్రాచీన ప్రతులలో – జనములకు అని పాఠాంతరము.

గురు దూతలు, నిర్మలమును ప్రకాశమానమునైన
రాతిని[1] ధరించుకొని, రొమ్ములమీద బంగారు దట్టీలు
కట్టుకొనినవారై ఆ ఆలయములోనుండి వెలుపలికి
7 వచ్చిరి.। అప్పుడా నాలుగు జీవులలో ఒక జీవి, యుగ
యుగములు జీవించు దేవుని కోపముతో నిండియున్న
యేడు బంగారు పాత్రలను ఆ యేడుగురు దూతల
8 కిచ్చెను.। అంతట దేవుని మహిమనుండియు ఆయన
శక్తినుండియు వచ్చిన పొగతో ఆలయము నింపబడి
నందున ఆ యేడుగురు దూతలయొద్ద ఉన్న యేడు
తెగుళ్లు సమాప్తియగువరకు ఆలయమందు ఎవడును
ప్రవేశింపజాలకపోయెను.

16 మరియు–మీరు పోయి దేవుని కోపముతో
నిండిన ఆ యేడు పాత్రలను భూమిమీద కుమ్మరించు
డని ఆలయములోనుండి గొప్ప స్వరము ఆ యేడు
గురు దేవదూతలతో చెప్పగా వింటిని.
2 అంతట మొదటి దూత వెలుపలికి వచ్చి తన
పాత్రను భూమిమీద కుమ్మరింపగా ఆ క్రూరమృగము
యొక్క ముద్రగలవారికిని దాని ప్రతిమకు నమస్కా
రముచేయువారికిని బాధకరమైన చెడ్డ పుండుపుట్టెను.
3 రెండవ దూత తన పాత్రను సముద్రములో కుమ్మ
రింపగా సముద్రము పీనుగ రక్తము వంటిదాయెను.
అందువలన సముద్రములో ఉన్న జీవజంతువు
లన్నియు చచ్చెను.
4 మూడవ దూత తన పాత్రను నదులలోను జలధార
5 లలోను కుమ్మరింపగా అవి రక్తమాయెను.। అప్పుడు
వర్తమాన భూతకాలములలో ఉండు పవిత్రుడా,
పరిశుద్ధుల రక్తమును ప్రవక్తల రక్తమును వారు కార్చి
నందుకు తీర్పుతీర్చి వారికి రక్తము త్రాగనిచ్చితివి;।
6 దీనికి వారు పాత్రులే. నీవు ఈలాగు తీర్పుతీర్చితివి
గనుక నీవు న్యాయవంతుడవని జలముల దేవదూత
7 చెప్పగా వింటిని.। అందుకు–అవును ప్రభువా, దేవా,
సర్వాధికారీ, నీ తీర్పులు సత్యములును న్యాయము
లునై యున్నవని బలిపీఠము చెప్పుట వింటిని.
8 నాలుగవ దూత తన పాత్రను సూర్యునిమీద కుమ్మ
రింపగా మనుష్యులను అగ్నితో కాల్చుటకు సూర్యునికి
9 అధికారము ఇయ్యబడెను.। కాగా మనుష్యులు తీవ్ర
మైన వేడిమితో కాలిపోయి, యీ తెగుళ్లమీద అధి
కారముగల దేవుని నామమును దూషించిరి గాని,
ఆయనను మహిమపరచునట్లు వారు మారుమనస్సు
పొందినవారుకారు.
10 అయిదవ దూత తన పాత్రను ఆ క్రూరమృగము
యొక్క సింహాసనముమీద కుమ్మరింపగా, దాని
రాజ్యము చీకటి కమ్మెను; మనుష్యులు తమకు కలిగిన
వేదననుబట్టి తమ నాలుకలు కరచుకొనుచుండిరి;।
తమకు కలిగిన వేదనలను బట్టియు పుండ్లను బట్టియు 11
పరలోకమందున్న దేవుని దూషించిరి గాని తమ క్రియ
లను మాని మారుమనస్సు పొందినవారు కారు.
ఆరవ దూత తన పాత్రను యూఫ్రటీసు అను 12
మహానదిమీద కుమ్మరింపగా తూర్పునుండి వచ్చు
రాజులకు మార్గము సిద్ధపరచబడునట్లు దాని నీళ్లు
యెండి పోయెను.। మరియు ఆ ఘటసర్పము నోట 13
నుండియు క్రూరమృగము నోటనుండియు అబద్ధ
ప్రవక్త నోటనుండియు కప్పలవంటి మూడు అపవి
త్రాత్మలు బయలువెడలగా చూచితిని.। అవి సూచ 14
నలు చేయునట్టి దయ్యముల ఆత్మలే; అవి సర్వాధి
కారియైన దేవుని మహాదినమున జరుగు యుద్ధము
నకు లోకమంతట ఉన్న రాజులను పోగుచేయవలెనని
వారియొద్దకు బయలు వెళ్లి,। హెబ్రీభాషలో హార్ 15
మెగిద్దోనను చోటుకు వారిని పోగుచేసెను. ఇదిగో నేను 16
దొంగవలె వచ్చుచున్నాను; తాను దిగంబరుడుగా
సంచరించుచున్నందున జనులు తన దిసమొలను
చూతురేమో అని మెలకువగా ఉండి తన వస్త్రము
కాపాడుకొనువాడు ధన్యుడు.
ఏడవ దూత తన పాత్రను వాయుమండలముమీద 17
కుమ్మరింపగా–సమాప్తమైనదని చెప్పుచున్నయొక
గొప్పస్వరము గర్భాలయములో ఉన్న సింహాసనము
నుండివచ్చెను.। అప్పుడు మెరుపులును ధ్వనులును 18
ఉరుములును పుట్టెను, పెద్ద భూకంపమును కలిగెను.
మనుష్యులు భూమిమీద పుట్టినది మొదలుకొని అట్టి
మహాభూకంపము కలుగలేదు, అది అంత గొప్పది.।
ప్రసిద్ధమైన మహాపట్టణము మూడు భాగములా 19
యెను, అన్యజనుల పట్టణములు కూలిపోయెను,
తన తీక్షణమైన ఉగ్రతయను మద్యముగల పాత్రను
మహా బబులోనునకు ఇయ్యవలెనని దానిని దేవుని
సముఖమందు జ్ఞాపకము చేసిరి.। ప్రతి ద్వీపము 20
పారిపోయెను, పర్వతములు కనబడక పోయెను.[2]।
అయిదేసి మణుగుల బరువుగల పెద్దవడగండ్లు ఆకా 21
శమునుండి మనుష్యులమీద పడెను; ఆ వడగండ్ల దెబ్బ
మిక్కిలి గొప్పదైనందున మనుష్యులు ఆ దెబ్బనుబట్టి
దేవుని దూషించిరి.

17 ఆ యేడు పాత్రలను పట్టుకొనియున్న యేడుగురు
దేవదూతలలో ఒకడువచ్చి నాతో మాటలాడుచు
ఈలాగు చెప్పెను. –నీవిక్కడికి రమ్ము, విస్తార జల
ములమీద కూర్చున్న మహావేశ్యకు చేయబడు తీర్పు
నీకు కనుపరచెదను;। భూరాజులు ఆమెతో వ్యభి 2
చరించిరి, భూనివాసులు ఆమె వ్యభిచార మద్యములో

1 అనేక ప్రాచీన ప్రతులలో–నారబట్టను అని పాఠాంతరము. 2 మూలభాషలో–అదృశ్యములాయెను.

3 మత్తులైరి.। అప్పుడతడు ఆత్మవశుడనైన నన్ను
అరణ్యమునకు కొనిపోగా, దేవదూషణ నామములతో
నిండుకొని,[1] యేడు తలలును పది కొమ్ములునుగల
ఎఱ్ఱని మృగముమీద కూర్చుండిన యొక స్త్రీని చూచి
4 తిని.। ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల వస్త్రము ధరించు
కొని, బంగారముతోను రత్నములతోను ముత్యముల
తోను అలంకరింపబడినదై, ఏహ్యమైన కార్యముల
తోను తాను చేయుచున్న వ్యభిచారసంబంధమైన
అపవిత్రకార్యములతోను నిండిన యొక సువర్ణ పాత్రను
5 తనచేత పట్టుకొనియుండెను.। దాని నొసట దాని పేరు
ఈలాగు వ్రాయబడి యుండెను–మర్మము, వేశ్యల
కును భూమిలోని ఏహ్యమైనవాటికిని తల్లియైన మహా
6 బబులోను.। మరియు ఆ స్త్రీ పరిశుద్ధుల రక్తము
చేతను, యేసుయొక్క హతసాక్షుల రక్తముచేతను
మత్తిల్లియుండుట చూచితిని. నేను దాని చూచి
7 బహుగా ఆశ్చర్యపడగా। ఆ దూత నాతో ఇట్లనెను–
నీవేల ఆశ్చర్యపడితివి? యీ స్త్రీనిగూర్చిన మర్మ
మును, ఏడు తలలును పది కొమ్ములును గలిగి దాని
మోయుచున్న క్రూరమృగమునుగూర్చిన మర్మమును
8 నేను నీకు తెలిపెదను.। నీవు చూచిన ఆ మృగము
ఉండెను గాని యిప్పుడు లేదు; అయితే అది అగాధ
జలములోనుండి పైకి వచ్చుటకును నాశనమునకు
పోవుటకును సిద్ధముగా ఉన్నది. భూనివాసులలో జగ
దుత్పత్తి మొదలుకొని జీవగ్రంథమందు ఎవరి పేరు
వ్రాయబడలేదో వారు, ఆ మృగముండెను గాని
యిప్పుడులేదు అయితే ముందుకు వచ్చుననన్న సంగతి
9 తెలిసికొని ఆశ్చర్యపడుదురు.। ఇందులో జ్ఞానముగల
మనస్సు కనబడును. ఆ యేడు తలలు ఆ స్త్రీ
10 కూర్చున్న యేడు కొండలు;। మరియు ఏడుగురు రాజులు
కలరు; అయిదుగురు కూలిపోయిరి, ఒకడున్నాడు,
కడమవాడు ఇంకను రాలేదు, వచ్చినప్పుడు అతడు
11 కొంచెము కాలముండవలెను.। ఉండినదియు ఇప్పుడు
లేనిదియునైన యీ క్రూరమృగము ఆ యేడుగురితో
పాటు ఒకడునైయుండి, తానే యెనిమిదవ రాజగుచు
12 నాశనమునకు పోవును.। నీవు చూచిన ఆ పది
కొమ్ములు పదిమంది రాజులు. వారిదివరకు రాజ్య
మును పొందలేదు గాని యొకగడియ క్రూరమృగముతో
13 కూడ రాజులవలె అధికారము పొందుదురు.। వీరు
ఏకాభిప్రాయముగలవారై తమ బలమును అధికార
14 మును ఆ మృగమునకు అప్పగింతురు.। వీరు గొఱ్ఱె
పిల్లతో యుద్ధము చేతురు గాని, గొఱ్ఱెపిల్ల ప్రభువులకు
ప్రభువును రాజులకు రాజునై యున్నందునను, తనతో
కూడ ఉండినవారు పిలువబడినవారై, యేర్పరచ
బడినవారై, నమ్మకమైనవారై యున్నందునను, ఆయన
ఆ రాజులను జయించును.। మరియు ఆ దూత నాతో 15
ఈలాగు చెప్పెను–ఆ వేశ్య కూర్చున్నచోట నీవు
చూచిన జలములు ప్రజలను, జనసమూహములను,
జనములను, ఆ యా భాషలు మాటలాడువారిని సూచిం
చును.। నీవు ఆ పది కొమ్ములుగల ఆ మృగమును 16
చూచితివే, వారు ఆ వేశ్యను ద్వేషించి, దానిని దిక్కు
లేనిదానిగాను దిగంబరిగాను చేసి, దాని మాంసము
భక్షించి అగ్నిచేత దానిని బొత్తిగా కాల్చి వేతురు.। దేవుని 17
మాటలు నెరవేరువరకు వారు ఏకాభి ప్రాయముగల
వారై తమ రాజ్యమును ఆ మృగమునకు అప్పగించుట
వలన తన సంకల్పము కొనసాగించునట్లు దేవుడు వారికి
బుద్ధి పుట్టించెను.। మరియు నీవు చూచిన ఆ స్త్రీ 18
భూరాజులనేలు ఆ మహాపట్టణమే.

అటుతరువాత మహాధికారముగల వేరొక దూత 18
పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని. అతని
మహిమచేత భూమి ప్రకాశించెను.। అతడు గొప్ప 2
స్వరముతో అర్భటించి యిట్లనెను–మహాబబులోను
కూలిపోయెను కూలిపోయెను. అది దయ్యములకు
నివాసస్థలమును, ప్రతి అపవిత్రాత్మకు ఉనికిపట్టును,
అపవిత్రమును అసహ్యమునైన ప్రతి పక్షికి ఉనికిపట్టును
ఆయెను.। ఏలయనగా సమస్తమైన జనములు మోహో 3
ద్రేకముతో కూడిన దాని వ్యభిచార మద్యమును త్రాగి
పడిపోయిరి, భూరాజులు దానితో వ్యభిచరించిరి, భూ
లోకమందలి వర్తకులు దాని సుఖభోగములవలన
ధనవంతులైరి.

మరియు ఇంకొక స్వరము పరలోకములోనుండి 4
ఈలాగు చెప్పగా వింటిని–నా ప్రజలారా, మీరు దాని
పాపములలో పాలివారుకాకుండునట్లును, దాని తెగు
ళ్లలో ఏదియు మీకు ప్రాప్తింపకుండునట్లును దానిని
విడిచిరండి.। దాని పాపములు ఆకాశమునంటు 5
చున్నవి, దాని నేరములను దేవుడు జ్ఞాపకము చేసికొని
యున్నాడు.। అది యిచ్చినప్రకారము దానికి ఇయ్యుడి; 6
దాని క్రియల చొప్పున దానికి రెట్టింపు చేయుడి; అది
కలిపిన పాత్రలో దానికొరకు రెండంతలు కలిపి
పెట్టుడి.। అది–నేను రాణినిగా కూర్చుండుదానను, 7
నేను విధవరాలను కాను, దుఃఖము చూడనే చూడనని
తన మనస్సులో అనుకొనెను గనుక, అది తన్నుతాను
ఎంతగా గొప్పచేసికొని సుఖభోగములను అను
భవించెనో అంతగా వేదనను దుఃఖమును దానికి
కలుగజేయుడి.। అందుచేత ఒక్క దినముననే దాని 8
తెగుళ్లు,[2] అనగా మరణమును దుఃఖమును కరవును
వచ్చును; దానికి తీర్పుతీర్చుచున్న దేవుడైన ప్రభువు

[1] లేక, దేవదూషణతో నిండుకొనిన నామములు (గలదై). [2] లేక దెబ్బలు.

బలిష్ఠుడు గనుక అది అగ్నిచేత బొత్తిగా కాల్చివేయ
9 బడును.। దానితో వ్యభిచారముచేసి సుఖభోగములను
10 అనుభవించిన భూరాజులు దాని బాధ చూచి భయా
క్రాంతులై దూరమున నిలువబడి దాని దహనధూమ
మును చూచునప్పుడు దాని విషయమై రొమ్ము కొట్టు
కొనుచు ఏడ్చుచు–అయ్యో, అయ్యో, బబులోను
మహాపట్టణమా, బలమైన పట్టణమా, ఒక్క గడియ
లోనే నీకు తీర్పువచ్చెను గదా అని చెప్పుకొందురు.।
11 లోకములోని వర్తకులును, ఆ పట్టణమును చూచి
14 యేడ్చుచు, తమ సరకులను, అనగా బంగారు వెండి
రత్నములు ముత్యములు సన్నపు నార బట్టలు ఊదా
రంగుబట్టలు పట్టుబట్టలు రక్తవర్ణపుబట్టలు మొదలైన
సరకులను, ప్రతివిధమైన దబ్బ్రమానును ప్రతి విధమైన
దంతపు వస్తువులను, మిక్కిలి విలువగల కఱ్ఱ యిత్తడి
యినుము చలువరాళ్లు మొదలైనవాటితో చేయబడిన
ప్రతివిధమైన వస్తువులను, దాల్చినిచెక్క ఓమము ధూప
ద్రవ్యములు అత్తరు సాంబ్రాణి ద్రాక్షారసము నూనె
మెత్తనిపిండి గోధుమలు పశువులు గొఱ్ఱెలు మొదలగు
వాటిని, గుఱ్ఱములను రథములను దాసులను[1] మను
ష్యుల ప్రాణములను ఇకమీదట ఎవడును కొనడు; నీ
ప్రాణమునకు ఇష్టమైన ఫలములు నిన్ను విడిచిపో
యెను, రుచ్యమైనవన్నియు దివ్యమైనవన్నియు నీకు
దొరకకుండ నశించిపోయినవి, అవి యికమీదట
కనబడనే కనబడవని చెప్పుకొనుచు, దానిగూర్చి
15 దుఃఖపడుదురు.। ఆ పట్టణముచేత ధనవంతులైన
16 యీ సరకుల వర్తకులు ఏడ్చుచు దుఃఖపడుచు–
అయ్యో, అయ్యో, సన్నపు నారబట్టలను ధూమ్రరక్త
వర్ణపు వస్త్రములను ధరించుకొని, బంగారముతోను
రత్నములతోను ముత్యములతోను అలంకరింపబడిన
మహా పట్టణమా, యింత ఐశ్వర్యము ఒక్క గడియలోనే
పాడైపోయెనే అని చెప్పుకొనుచు, దాని బాధను
చూచి భయాక్రాంతులై దూరముగా నిలుచుందురు.।
17 ప్రతి నావికుడును, ఎక్కడికైనను సబురుచేయు
ప్రతివాడును, ఓడవారును, సముద్రముమీద పనిచేసి
జీవనముచేయు వారందరును దూరముగా నిలిచి
18 దాని దహన ధూమమును చూచి। –ఈ మహాపట్టణ
ముతో సమానమైనదేది అని చెప్పుకొనుచు కేకలు
19 వేసి। తమ తలలమీద దుమ్ముపోసి కొని యేడ్చుచు
దుఃఖించుచు –అయ్యో, అయ్యో, ఆ మహాపట్టణము;
అందులో సముద్రముమీద ఓడలుగల వారందరు,
దానియందలి అధిక వ్యయముచేత ధనవంతులైరి;
అది ఒక్క గడియలో పాడైపోయెనే అని చెప్పు
20 కొనుచు కేకలు వేయుచుండిరి.। పరలోకమా, పరిశుద్ధు
లారా, అపొస్తలులారా, ప్రవక్తలారా, దానిగూర్చి
ఆనందించుడి, ఏలయనగా దానిచేత మీకు కలిగిన
తీర్పునకు ప్రతిగా దేవుడు ఆ పట్టణమునకు తీర్పు
తీర్చియున్నాడు.

తరువాత బలిష్ఠుడైన యొక దూత గొప్ప తిరుగటి 21
రాతివంటి రాయి యెత్తి సముద్రములో పడవేసి–
ఈలాగు మహాపట్టణమైన బబులోను వేగముగా పడ
ద్రోయబడి ఇక ఎన్నటికిని కనబడకపోవును.। నీ వర్త 22
కులు భూమిమీద గొప్ప ప్రభువులై యుండిరి; 23
జనములన్నియు నీ మాయమంత్రములచేత మోస
పోయిరి; కావున వైణికుల యొక్కయు, గాయకుల
యొక్కయు, పిల్లనగ్రోవి ఊదు వారియొక్కయు
బూరలు ఊదువారియొక్కయు శబ్దము ఇక ఎన్నడును
నీలో వినబడదు. మరి ఏ శిల్పమైన చేయు శిల్పి యెవ
డును నీలో ఎంతమాత్రమును కనబడడు, తిరుగటి
ధ్వని యిక ఎన్నడును నీలో వినబడదు, దీపపు వెలుగు
నీలో ఇకను ప్రకాశింపనే ప్రకాశింపదు, పెండ్లి కుమా
రుని స్వరమును పెండ్లికుమార్తె స్వరమును నీలో ఇక
ఎన్నడును వినబడవు అని చెప్పెను.। మరియు ప్రవక్తల 24
యొక్కయు, పరిశుద్ధులయొక్కయు, భూమిమీద
వధింప బడినవారందరియొక్కయు రక్తము ఆ పట్టణ
ములో కనబడెనని.

అటుతరువాత బహు జనులశబ్దమువంటి గొప్ప 19
స్వరము పరలోకమందు ఈలాగు చెప్పగా వింటిని–
ప్రభువును స్తుతించుడి,[2] రక్షణ మహిమ ప్రభావములు
మన దేవునికే చెల్లును;। ఆయన తీర్పులు సత్యము 2
లును న్యాయములునై యున్నవి; తన వ్యభిచారముతో
భూలోకమును చెరిపిన గొప్ప వేశ్యకు ఆయన తీర్పు
తీర్చి తన దాసుల రక్తమునుబట్టి దానికి ప్రతిదండన
చేసెను; మరి రెండవసారి వారు–ప్రభువును స్తుతిం
చుడి అనిరి.। ఆ పట్టణపు పొగ యుగయుగములు 3
పైకి లేచుచున్నది.। అప్పుడు ఆ యిరువది నలుగురు 4
పెద్దలును నాలుగు జీవులును సాగిలపడి–ఆమేన్,
ప్రభువును స్తుతించుడి అని చెప్పుచు సింహాసనాసీ
నుడగు దేవునికి నమస్కారము చేసిరి.। మరియు– 5
మన దేవుని దాసులారా, ఆయనకు భయపడువార
లారా, కొద్దివారేమి గొప్పవారేమి మీరందరు ఆయ
నను స్తుతించుడి అని చెప్పుచున్న యొక స్వరము
సింహాసనమునొద్దనుండి వచ్చెను.। అప్పుడు గొప్ప 6
జన సమూహపు శబ్దమును, విస్తారమైన జలముల 7
శబ్దమును, బలమైన ఉరుముల శబ్దమును పోలిన
యొక స్వరము–సర్వాధికారియు ప్రభువునగు మన
దేవుడు ఏలుచున్నాడు; ఆయనను స్తుతించుడి,

[1] మూలభాషలో–శరీరములను. [2] మూలభాషలో–అల్లెలూయా.

గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, ఆయన
భార్య తన్ను తాను సిద్ధపరచుకొనియున్నది; గనుక
మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమ
8 పరచెదమని చెప్పగా వింటిని.। మరియు ఆమె ధరించు
కొనుటకు ప్రకాశములును నిర్మలములునైన సన్నపు
నారబట్టలు ఆమెకియ్యబడెను; అవి పరిశుద్ధుల నీతి
9 క్రియలు.। మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను–
గొఱ్ఱెపిల్ల పెండ్లివిందుకు పిలువబడిన వారు ధన్యులని
వ్రాయుము; మరియు ఈ మాటలు దేవుని యథార్థ
10 మైన మాటలని నాతో చెప్పెను.। అందుకు నేను అతనికి
నమస్కారము చేయుటకై అతని పాదముల యెదుట
సాగిలపడగా అతడు–వద్దు సుమీ. నేను నీతోను,
యేసునుగూర్చిన సాక్ష్యము చెప్పు నీ సహోదరు
లతోను సహదాసుడను; దేవునికే నమస్కారము
చేయుము. యేసునుగూర్చిన సాక్ష్యము ప్రవచనసార
మని[1] నాతో చెప్పెను.
11 మరియు పరలోకము తెరువబడియుండుట చూచి
తిని. అప్పుడిదిగో, తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను.
దానిమీద కూర్చుండియున్నవాడు నమ్మకమైన
వాడును సత్యవంతుడును అను నామము గలవాడు.
ఆయన నీతినిబట్టి విమర్శ చేయుచు యుద్ధము జరి
12 గించుచున్నాడు। ఆయన నేత్రములు అగ్నిజ్వాల
వంటివి, ఆయన శిరస్సుమీద అనేక కిరీటములుండెను.
వ్రాయబడినయొక నామము ఆయనకు కలదు, అది
13 ఆయనకేగాని మరి ఎవనికిని తెలియదు;। రక్తములో
ముంచబడిన[2] వస్త్రము ఆయన ధరించుకొని
యుండెను. మరియు దేవుని వాక్యము అను నామము
14 ఆయనకు పెట్టబడియున్నది.। పరలోకమందున్న
సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని
15 గుఱ్ఱము లెక్కి ఆయనను వెంబడించుచుండిరి.। జన
ములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము
బయలు వెడలు చున్నది. ఆయన యినుపదండముతో
వారిని ఏలును; ఆయనే సర్వాధికారియగు దేవుని
తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును.।
16 –రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును అను
నామము ఆయన వస్త్రముమీదను తొడమీదను
వ్రాయబడియున్నది.
17 మరియు ఒక దూత సూర్యబింబములో నిలిచి
18 యుండుట చూచితిని. అతడు గొప్ప శబ్దముతో ఆర్భ
టించి–రండి, రాజుల మాంసమును సహస్రాధిపతుల
మాంసమును బలిష్ఠుల మాంసమును గుఱ్ఱముల
మాంసమును వాటిమీద కూర్చుండువారి మాంస
మును, స్వతంత్రులదేమి దాసులదేమి కొద్దివారిదేమి
గొప్పవారిదేమి, అందరియొక్క మాంసమును తిను
టకై దేవుని గొప్ప విందుకు కూడిరండని ఆకాశమధ్య
మందు ఎగురుచున్న సమస్త పక్షులను పిలిచెను.
మరియు ఆ గుఱ్ఱముమీద కూర్చున్నవానితోను 19
ఆయన సేనతోను యుద్ధముచేయుటకై ఆ క్రూరమృగ
మును భూరాజులును వారి సేనలును కూడియుం
డగా చూచితిని.। అప్పుడా మృగమును, దానియెదుట 20
సూచక క్రియలు చేసి దాని ముద్రను వేయించుకొనిన
వారిని ఆ మృగపు ప్రతిమకు నమస్కరించినవారిని
మోసపరచిన ఆ అబద్ధప్రవక్తయు, పట్టబడి వారిద్దరు
గంధకముతో మండు అగ్నిగుండములో ప్రాణముతోనే
వేయబడిరి.। కడమ వారు గుఱ్ఱముమీద కూర్చున్న 21
వాని నోటనుండి వచ్చిన ఖడ్గముచేత వధింపబడిరి;
వారి మాంసమును పక్షులన్నియు కడుపార తినెను.
మరియు పెద్దసంకెళ్లను చేత పట్టుకొని అగాధము 20
యొక్క తాళపుచెవిగల యొక దేవదూత పరలోకము
నుండి దిగివచ్చుట చూచితిని.। అతడు ఆదిసర్ప 2
మును, అనగా అపవాదియు సాతానును అను ఆ
ఘటసర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు
వానిని బంధించి అగాధములో పడవేసి,। ఆ వెయ్యి 3
సంవత్సరములు గడచువరకు ఇక జనములను మోస
పరచకుండునట్లు అగాధమును మూసి దానికి ముద్ర
వేసెను; అటుపిమ్మట వాడు కొంచెము కాలము విడిచి
పెట్టబడవలెను.
అంతట సింహాసనములను చూచితిని; వాటిమీద 4
ఆసీనులై యుండువారికి విమర్శచేయుటకు అధి
కారము ఇయ్యబడెను. మరియు క్రూరమృగమున
కైనను దాని ప్రతిమకైనను నమస్కారముచేయక, తమ
నొసళ్లయందు గాని చేతులయందు గాని దాని
ముద్రవేయించుకొనని వారిని, యేసు విషయమై
తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును దేవుని వాక్యము
నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడిన వారి ఆత్మ
లను చూచితిని. వారు బ్రదికినవారై, వెయ్యి సంవత్సర
ములు క్రీస్తుతోకూడ రాజ్యము చేసిరి.। ఆ వెయ్యి 5
సంవత్సరములు గడచువరకు కడమ మృతులు బ్రదుక
లేదు; ఇదియే మొదటి పునరుత్థానము.। ఈ మొదటి 6
పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరి
శుద్ధులునై యుందురు. ఇట్టివారిమీద రెండవ మరణ
మునకు అధికారములేదు; వీరు దేవునికిని క్రీస్తుకును
యాజకులై క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు
రాజ్యము చేయుదురు.
వెయ్యి సంవత్సరములు గడచిన తరువాత సాతాను 7
తానున్న చెరలోనుండి విడిపింపబడును.। భూమి నలు 8

[1] మూలభాషలో–ప్రవచన ఆత్మయని. [2] కొన్ని ప్రాచీన ప్రతులలో–చిలకరించిన అని పాఠాంతరము.

దిశలయందుండు జనములను, లెక్కకుసముద్రపు
ఇసుకవలె ఉన్న గోగు మాగోగు అనువారిని మోసపరచి
వారిని యుద్ధమునకు పోగుచేయుటకై వాడు బయలు
9 దేరును.। వారు భూమియందంతట వ్యాపించి, పరి
శుద్ధుల శిబిరమును ప్రియమైన పట్టణమును ముట్టడి
వేయగా పరలోకములోనుండి[1] అగ్ని దిగివచ్చి వారిని
10 దహించెను.। వారిని మోసపరచిన అపవాది అగ్ని
గంధక ములుగల గుండములో పడవేయబడెను. అచ్చట
ఆ క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు; వారు
యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు.
11 మరియు ధవళమైన మహా సింహాసనమును దాని
యందు ఆసీనుడైయున్న యొకనిని చూచితిని;
భూమ్యాకాశములు ఆయన సముఖమునుండి పారి
పోయెను; వాటికి నిలువ చోటు కనబడకపోయెను.।
12 మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారం
దరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట
చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను;
మరియు జీవగ్రంథమును వేరొక గ్రంథము విప్ప
బడెను; ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న
వాటినిబట్టి తమ క్రియలచొప్పున మృతులు తీర్పు
13 పొందిరి.। సముద్రము తనలో ఉన్న మృతులను అప్ప
గించెను; మరణమును పాతాళలోకమును వాటి వశ
మునయున్న మృతుల నప్పగించెను; వారిలో ప్రతివాడు
14 తన క్రియల చొప్పున తీర్పుపొందెను.। మరణమును
మృతుల లోకమును అగ్నిగుండములో పడవేయ
15 బడెను; ఈ అగ్నిగుండము రెండవ మరణము.। ఎవని
పేరైనను[2] జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని
యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను.

## 21

అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని
చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు
గతించిపోయెను. సముద్రమును ఇకను లేదు.।
2 మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ
పరిశుద్ధపట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన
పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని
3 యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని.। అప్పుడు—
ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది,
ఆయన వారితో కాపురముండును, వారాయన ప్రజలై
యుందురు, దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి
4 తోడైయుండును.। ఆయన వారి కన్నుల ప్రతి బాష్ప
బిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు,
దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు,
మొదటి సంగతులు గతించి పోయెనని సింహాసనము
లోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని.।
అప్పుడు సింహాసనాసీనుడైయున్నవాడు—ఇదిగో 5
సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని
చెప్పెను; మరియు—ఈ మాటలు నమ్మకమును
నిజమునై యున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో
చెప్పుచున్నాడు.। మరియు ఆయన నాతో ఇట్లనెను— 6
సమాప్తమైనవి; నేనే అల్ఫాయు ఓమెగయు, అనగా
ఆదియు అంతమునై యున్నవాడను; దప్పిగొను
వానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచిత
ముగా అనుగ్రహింతును.। జయించువాడు వీటిని 7
స్వతంత్రించుకొనును; నేనతనికి దేవుడనై యుందును
అతడు నాకు కుమారుడై యుండును.। పిరికివారును, 8
అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును,
వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకు
లును, అబద్ధికులందరును అగ్నిగంధకములతో
మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ
మరణము.
అంతట ఆ కడపటి యేడు తెగుళ్లతో నిండిన యేడు 9
పాత్రలను పట్టుకొనియున్న యేడుగురు దేవదూతలలో
ఒకడు వచ్చి —ఇటు రమ్ము, పెండ్లికుమార్తెను, అనగా
గొఱ్ఱెపిల్లయొక్క భార్యను నీకు చూపెదనని నాతో
చెప్పి.। ఆత్మవశుడనైయున్న నన్ను యెత్తయిన గొప్ప 10
పర్వతముమీదికి కొనిపోయి, యెరూషలేము అను
పరిశుద్ధ పట్టణము దేవుని మహిమగలదై పరలోక
మందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట నాకు
చూపెను.। దానియందలి వెలుగు ధగధగ మెరయు 11
సూర్యకాంతమువంటి అమూల్య రత్నమును పోలి
యున్నది.। ఆ పట్టణమునకు ఎత్తయిన గొప్ప ప్రాకార 12
మును పండ్రెండు గుమ్మములును ఉండెను; ఆ
గుమ్మములయొద్ద పన్నిద్దరు దేవదూతలుండిరి, ఇశ్రా
యేలీయుల పండ్రెండు గోత్రముల నామములు ఆ
గుమ్మముల మీద వ్రాయబడియున్నవి.। తూర్పు 13
వైపున మూడు గుమ్మములు, ఉత్తరపువైపున మూడు
గుమ్మములు, దక్షిణపు వైపున మూడు గుమ్మములు,
పశ్చిమపువైపున మూడు గుమ్మములున్నవి.। ఆ 14
పట్టణపు ప్రాకారము పండ్రెండు పునాదులుగలది, ఆ
పునాదులపైన గొఱ్ఱెపిల్లయొక్క పన్నిద్దరు అపొస్తలుల
పండ్రెండు పేళ్లు కనబడుచున్నవి.। ఆ పట్టణమును 15
దాని గుమ్మములను ప్రాకారమును కొలుచుటకై నాతో
మాటలాడు వాని యొద్ద బంగారు కొలకఱ్ఱ యుండెను.।
ఆ పట్టణము చచ్చవుకమైనది, దాని పొడుగు దాని 16
వెడల్పుతో సమానము. అతడు ఆ కొలకఱ్ఱతో పట్టణ
మును కొలువగా దాని కొలత యేడు వందల యేబది
కోసులైనది; దాని పొడుగును ఎత్తును వెడల్పును

[1] కొన్ని ప్రాచీన ప్రతులలో దేవుని యొద్దనుండి, అని కూర్చబడియున్నది. [2] మూలభాషలో—ఎవడైనను.

17 సమముగా ఉన్నది.। మరియు అతడు ప్రాకారమును
కొలువగా అది మనుష్యుని కొలత చొప్పున నూట
నలుబదినాలుగు మూరలైనది; ఆ కొలత దూతకొల
18 తయే.। ఆ పట్టణపు ప్రాకారము సూర్యకాంతములతో
కట్టబడెను; పట్టణము స్వచ్ఛమగు స్ఫటికముతో సమా
19 నమైన శుద్ధసువర్ణముగా ఉన్నది.। ఆ పట్టణపు ప్రాకా
రపు పునాదులు అమూల్యమైన నానావిధ రత్నము
లతో అలంకరింపబడియుండెను. మొదటి పునాది
సూర్యకాంతపురాయి, రెండవది నీలము, మూడవది
20 యమునారాయి, నాలుగవది పచ్చ,। అయిదవది వైడూ
ర్యము, ఆరవది కెంపు, ఏడవది సువర్ణరత్నము,
ఎనిమిదవది గోమేధికము, తొమ్మిదవది పుష్యరాగము,
పదియవది సువర్ణల శునీయము, పదకొండవది పద్మ
21 రాగము, పండ్రెండవది సుగంధము.। దాని పండ్రెండు
గుమ్మములు పండ్రెండు ముత్యములు; ఒక్కొక
గుమ్మము ఒక్కొక ముత్యముతో కట్టబడియున్నది.
పట్టణపు రాజవీధి శుద్ధ సువర్ణమయమై స్వచ్ఛమైన
22 స్ఫటికమును పోలియున్నది.। దానిలో ఏ దేవా
లయమును నాకు కనబడలేదు. సర్వాధికారియైన దేవు
డగు ప్రభువును గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమై
23 యున్నారు.। ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యు
డైనను చంద్రుడైనను దానికక్కరలేదు; దేవుని మహి
మయే దానిలో ప్రకాశించుచున్నది. గొఱ్ఱెపిల్లయే
24 దానికి దీపము.। జనములు దాని వెలుగునందు సంచ
రింతురు; భూరాజులు తమ మహిమను దానిలోనికి
25 తీసికొనివత్తురు.। అక్కడ రాత్రి లేనందున దాని గుమ్మ
ములు పగటివేళ ఏమాత్రమును వేయబడవు.।
26 జనములు తమ మహిమను ఘనతను దానిలోనికి
27 తీసికొని వచ్చెదరు.। గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథమందు
వ్రాయబడినవారే దానిలో ప్రవేశింతురు గాని నిషిద్ధ
మైన దేదైనను, అసహ్యమైనదానిని అబద్ధమైనదానిని
జరిగించువాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవే
శింపదు.

**22** మరియు స్ఫటికమువలె మెరయునట్టి జీవజల
ముల నది దేవునియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు
2 సింహాసనమునొద్దనుండి। ఆ పట్టణపు రాజవీధిమధ్యను
ప్రవహించుట[1] ఆ దూత నాకు చూపెను. ఆ నదియొక్క
ఈవలను ఆవలను జీవవృక్షముండెను; అది నెలనెలకు
ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆ వృక్షము
యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియో
3 గించును.। ఇకమీదట శాపగ్రస్తమైనదేదియు దానిలో
ఉండదు, దేవునియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు
4 సింహాసనము దానిలో ఉండును.। ఆయన దాసులు
ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనము
చేయుచుందురు; ఆయన నామము వారి నొసళ్లయం
దుండును.। రాత్రి యికనెన్నడు ఉండదు; దీపకాంతి 5
యైనను సూర్య కాంతియైనను వారికక్కరలేదు;
దేవుడైన ప్రభువే వారిమీద ప్రకాశించును. వారు
యుగయుగములు రాజ్యము చేయుదురు.

మరియు ఆ దూత యీలాగు నాతో చెప్పెను– 6
ఈ మాటలు నమ్మకములును సత్యములునై యున్నవి;
ప్రవక్తల ఆత్మలకు దేవుడగు ప్రభువు, త్వరలో సంభ
వింప వలసినవాటిని తన దాసులకు చూపుటకై తన
దూతను పంపెను.। ఇదిగో నేను త్వరగా వచ్చుచు 7
న్నాను, ఈ గ్రంథములోని ప్రవచనవాక్యములను
గైకొనువాడు ధన్యుడు.

యోహానను నేను ఈ సంగతులను వినినవాడను 8
చూచినవాడను; నేను విని చూచినప్పుడు వాటిని నాకు
చూపుచున్న దూతపాదముల యెదుట నమస్కారము
చేయుటకు సాగిలపడగా,। అతడు–వద్దుసుమీ, నేను 9
నీతోను, ప్రవక్తలైన నీ సహోదరులతోను, ఈ గ్రంథ
మందున్న వాక్యములను గైకొనువారితోను సహదాసు
డను; దేవునికే నమస్కారము చేయుమని చెప్పెను.

మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను–ఈ 10
గ్రంథమందున్న ప్రవచనవాక్యములకు ముద్రవేయ
వలదు; కాలము సమీపమైయున్నది;। అన్యాయము 11
చేయువాడు ఇంకను అన్యాయమే చేయనిమ్ము,[2]
అపవిత్రుడైన వాడు ఇంకను అపవిత్రుడుగానే యుండ
నిమ్ము,[3] నీతిమంతుడు ఇంకను నీతిమంతుడుగానే
యుండనిమ్ము.[3] పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే
యుండనిమ్ము.[3]। ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. 12
వానివాని క్రియచొప్పున ప్రతివాని కిచ్చుటకు నేను
సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది.। నేనే అల్ఫాయు 13
ఓమెగయు, మొదటివాడను కడపటివాడను, ఆదియు
అంతమునై యున్నాను.। జీవ వృక్షమునకు హక్కుగల 14
వారై, గుమ్మములగుండ ఆ పట్టణములోనికి ప్రవేశించు
నట్లు తమ వస్త్రములను ఉదుకు కొనువారు ధన్యులు.।
కుక్కలును మాంత్రికులును వ్యభిచారులును నరహంత 15
కులును విగ్రహారాధకులును అబద్ధమును ప్రేమించి
జరిగించు ప్రతివాడును వెలుపటనుందురు.

సంఘములకోసము[4] ఈ సంగతులనుగూర్చి మీకు 16
సాక్ష్యమిచ్చుటకు యేసు అను నేను నా దూతను
పంపి యున్నాను. నేను దావీదు వేరుచిగురును
సంతానమును, ప్రకాశమానమైన వేకువ చుక్కయునై
యున్నాను.

ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పు 17

[1] లేక, బయలువెడలుట. [2] లేక, చేయును. [3] లేక, యుండును. [4] మూలభాషలో సంఘములమీద.

చున్నారు; వినువాడును రమ్ము అని చెప్పవలెను;
దప్పిగొనిన వానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని
జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము.
18 ఈ గ్రంథమందున్న ప్రవచనవాక్యములను విను
ప్రతి వానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా—
ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపినయెడల, ఈ
గ్రంథములో వ్రాయబడిన తెగుళ్లు దేవుడు వానికి
19 కలుగజేయును; ఎవడైనను ఈ ప్రవచన గ్రంథ
మందున్న వాక్యములలో ఏదైనను తీసివేసినయెడల.
దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షము
లోను పరిశుద్ధపట్టణములోను వానికి పాలులేకుండ
చేయును.
ఈ సంగతులనుగూర్చి సాక్ష్యమిచ్చువాడు— 20
అవును, త్వరగా వచ్చుచున్నానని చెప్పుచున్నాడు.
ఆమేన్; ప్రభువైన యేసూ, రమ్ము. ప్రభువైన యేసు 21
కృప పరిశుద్ధులకు[1] తోడై యుండును గాక. ఆమేన్.

[1] కొన్ని ప్రాచీన ప్రతులలో, పరిశుద్ధులకందరికి అని పాఠాంతరము.

## సమాప్తము